# పంట మార్పిడి తో అధిక ఆదాయం

**డి డి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 22:**

సోమవారం మహబూబాబాద్ మండలం లోని పలు గ్రామాలను జిల్లా ఉద్యాన & పట్టుపరిశ్రమ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు మరియు అధికారుల బృందం సందర్శించి రైతులకు పూత దశలో మామిడి తోటలలో తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు మరియు ఆయిల్ పామ్ సాగు అంతర పంటల సాగు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, మొగ్గలను ఉత్తేజపరచి తొందరగా పూత తెప్పించడానికి డిసెంబర్ 1520ల మధ్య నీటి వసతి ఉన్న తోటల్లో పాదుల్లో తేలిక పాటి తడి ఇవ్వటం లేదా లీటరు నీటికి పొటాషియం నైట్రేట్ 10 గ్రా, + యూరియా 5 గ్రా. చొప్పున కలిపి చెట్టుపై పిచికారి చేయడం వల్ల పూమొగ్గలు దాదాపు ఒకేసారి చిగురించి పూత త్వరగా వచ్చేలా చేయవచ్చునని అన్నారు. పచ్చిపూత దశలో అంటే పూత కాడలు బయటకు వచ్చే పూలు వికసించకుండా ఇంకా మొగ్గ దశలో ఉన్నప్పుడు. లీటరు నీటికి 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ కలిపి పిచికారి చేయడం ద్వారా తేనె మంచు పురుగులను నివారించుకోవచ్చునని అన్నారు.పూత చుట్టు పురుగు పూతను గూడుగా ఏర్పరచుకొని, పూతను తిని విపరీతంగా నష్టపరుస్తుంది. ఇది ఆశించిన పూల గుత్తుల్లో పిందెలు ఏర్పడవు. ఈ పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పూల గుత్తుల పై పిచికారి వేయాలన్నారు. చల్లని రాత్రులు, వెచ్చని పగటి వాతావరణంలో పూకాడలపై, పూల మీద తెల్లని పొడి లాంటి (బూడిద తెగులు) బూజు ఏర్పడుతుంది. దీని నివారణకు పూమొగ్గలు కనిపించిన దశలో లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం కలిపి పిచికారి చేయాలన్నారు. పూత దశలో బూడిద తెగులు కనిపిస్తే లీటరు నీటికి హెక్సాకొనజోల్ 2 మి.లీ. లేదా ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా డైనోకాప్ 1 మి.లీ. చొప్పున కలిపి పూత కాడలు తడిచేలా పిచికారి చేయాలన్నారు. పూత మాడు తెగులు నివారణకు మొగ్గ బయటకు వచ్చే దశలో 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్, పచ్చిపూత మీద 1 గ్రా. కార్బండాజిమ్ లేదా 1 గ్రా. థయోఫినైట్ మిథైల్ ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు.భారతీయ ఉద్యాన పరిశోధన స్థానం, బెంగుళూరు వారు రూపొందించన ఆర్కా మ్యాంగో స్పెషల్ ను పిచికారి చేయడం వలన పూత కాతా మంచిగా ఉంటుందని బృందం తెలిపిందన్నారు. మామిడి తోటలలో పూత సమయంలోనే కాకుండా వానాకాలం, యాసంగీ, వేసవి కాలాల్లో నెలవారీగా చేపట్టే యాజమాన్య పద్ధతుల ప్రకారం, ఆధునిక పద్ధతులను మామిడి రైతాంగం చేపట్టి నాణ్యమైన అధిక దిగుబడులు పొందాలని తెలిపినారు.మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ,నిమ్మ,అరటి,బొప్పాయి,సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి యం. విజయ నిర్మల, ఉద్యాన అధికారులు ఎ. జే. శాంతి ప్రియదర్శిని, డా. అడ్లూరి ప్రశాంత్, హెడ్ & శాస్త్రవేత్త, ఉద్యాన పరిశోధనా స్థానం, మల్యాల, రైతులు లక్కర్సు వెంకన్న, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.





# విపత్తుల సందర్భంగా సహాయక చర్యలపై అవగాహన



**భూపాలపల్లి డిసెంబర్ 22 ( డిడి 9 వార్త )**

ప్రకృతి విపత్తులు, ప్రమాదాల సందర్భంగా తీసుకోవాల్సిన సహాయక చర్యలపై జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు సోమవారం నాడు మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా పరిధిలోని మొరంచపల్లి వాగులో వరదలు సంభవించిన సందర్భంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, సహాయక చర్యలపై ప్రజలకు, సిబ్బందికి అవగాహన కల్పించే ఉద్దేశంతో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్ డి ఎం ఏ) ఆదేశాల మేరకు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌ను ఎస్‌డీఆర్ఎఫ్, రెస్క్యూ బృందాలు, ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పాల్గొని మాక్ డ్రిల్‌ను పరిశీలించారు. వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, రెస్క్యూ ఆపరేషన్లు, గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించడం, సమాచార వ్యవస్థలో సమన్వయం వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వర్షాకాలంలో వరదల ప్రమాదం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో పని చేస్తే ప్రాణ నష్టం, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని తెలిపారు. ప్రజలు కూడా అధికారుల సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు.

ఈ మాక్ డ్రిల్ ద్వారా విపత్తు నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగుపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# సర్పంచ్ తవుటం లక్ష్మీ ప్రమాణ స్వీకారం

- **రెండేళ్ల తర్వాత కొలువుదీరిన పంచాయితీ పాలకవర్గం.**
- **ముగిసిన స్పెషల్ ఆఫీసర్ల పాలన.**
- **ముస్తాబైన గ్రామపంచాయతీ.**

**చిట్యాల డిసెంబర్ 22 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో నూతన సర్పంచ్ గా తవుటం లక్ష్మీఅంతయ్య ఉప సర్పంచ్ గా బుర్ర వెంకటేష్ గౌడ్ వార్డు సభ్యులతో కలిసి సోమవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవాల సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం కొత్త కళను సంతరించుకున్నది .గ్రామ పెద్దలు నూతన పాలక వర్గానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి గ్రామ శ్రేయస్సు కొరకు పనిచేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుంటానని ఆమె తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటాను అని వారి నమ్మకాన్ని వమ్ము చేయబోనని అన్నారు. తమకు ఓటేసి గెలిపించిన ప్రజలకు నూతన పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి, గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలక వర్గాన్ని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్,మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, మండల నాయకులు చింతల రమేష్,కట్కూరి రమేష్,పుల్ల రవితేజ, గుర్రపు తిరుపతి,మాస్ రమేష్, కట్కూరి రాజేందర్, గుర్రపు రాజమౌళి, కట్కూరి శ్రీనివాస్,కట్కూరి గని (కుమార్) తదితరులు పాల్గొన్నారు.







# కాసిందేవిపేట సర్పంచిగా నిరోషా అమర్ సింగ్

- **అంగరంగ వైభవంగా పదవి బాధ్యతలను చేపట్టిన వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్**

**డీ డీ 9వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా ములుగు మండలంలోని కాశీందేవిపేట గ్రామ సర్పంచ్ గా పదవీ బాధ్యతలను మాజీ రాష్ట్ర రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి మరియు ములుగు జిల్లా నాయకత్వం మరియు గ్రామ ప్రజల మధ్యలో స్వీకరించిన వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నన్ను గెలిపించిన ప్రజలకు నేనెప్పుడూ రుణపడి ఉంటానని అలాగే గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయనని తెలిపారు. మరియు జిల్లా మండల ప్రజా ప్రతినిధులు నాయకులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్, బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కాగా నూతనంగా ఎన్నికైన సర్పంచి కు గ్రామస్తులు రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా కాక వర్ధంతి వేడుకలు

**కాటారం డిసెంబర్ 22 ( డిడి 9 వార్త )**

మాజీ కేంద్రమంత్రి బడుగు వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి ( కాక ) వర్ధంతి వేడుకలను సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని పీహెచ్సీ లో కాకా అభిమానులు రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మౌనిక, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అభిమానులు చిర్ర మహేష్, అంజి, జగన్, భద్ర పాల్గొన్నారు.



## క్యాన్సర్ బారిన కలం కార్మికుడు

- **ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు**
- **ఇప్పటికే 7 లక్షల వరకు ఖర్చు**
- **మరో 10 లక్షల పైనే ఖర్చు అయ్యే అవకాశం**
- **హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స**
- **అండగా నిలవాలని కుటుంబ సభ్యుల వేడుకోలు.**

**భూపాలపల్లి డిసెంబర్ 22 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఆరెల్లి నరేందర్ గౌడ్ క్యాన్సర్ బారిన పడి హైదరాబాదులోని అమీర్ పేట్ లో గల వెల్నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో కుటుంబ సభ్యులు దుఃఖ సాగరంలో మునిగారు.ఇప్పటికే సుమారు 7 లక్షల వరకు ఖర్చు చేసి చికిత్స అందించినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాలేదు.మరో 10 లక్షల పైనే ఖర్చు అయ్యే అవకాశం ఉండడంతో కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు, దిక్కు తోచనిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఎవరైనా దాతలు స్పందించి కుటుంబానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు కోరుతున్నారు, దయార్ద హృదయులైన దాతలు స్పందించి ఆదుకోవాలని ఆర్తితో అర్థిస్తున్నారు. 9666076513 నెంబర్ కు ఫోన్ పే ద్వారా తోచిన సహాయం అందించాలని వేడుకుంటున్నారు.



# రాష్ట్రస్థాయికి ఎంపికైన సంధ్య





**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17 బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో అద్భుతమైన ప్రదర్శన ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎంపికైన ములుగు జిల్లా కబడ్డీ క్రీడాకారిణి లక్ష్మీదేవి పేటకు చెందిన మద్దెల సురేష్ మద్దెల సంధ్య కుమార్తె మద్దెల సాత్విక శ్రీని ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పైడాకుల అశోక్ ప్రెసిడెంట్ భూక్య రవీందర్ సెక్రెటరీ పోలె పాక జనార్ధన్ అదేవిధంగా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి లు చింతకృష్ణ, గోగు రాజన్న నవీన్, కట్ట గోల వెంకటేష్, పోరిక రాజ్ కుమార్, హర్షం రఘు , వేణు సభ్యులు శ్రావణ్, రాహుల్, సురేందర్, శ్రీను, మిగతా సభ్యులందరూ కూడా అభినందించారు,





# అంగరంగ వైభవంగా మల్లంపల్లి సర్పంచ్ ప్రమాణస్వీకారం

- **ప్రజా సేవే లక్ష్యంగా సర్పంచులు పాటుపడాలి**
- **ములుగు జిల్లాలో మంత్రి సీతక్క పేరు నిలబెట్టాలి**
- **సర్పంచుల ప్రమాణస్వీకారం ఉత్సవాల్లో పాల్గొన్న వంగ రవి యాదవ్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా ములుగు, మల్లంపల్లి మరియు వెంకటాపూర్ మండలాల్లోని గ్రామ పంచాయతీల నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మరియు వంగ రవి యాదవ్ పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం వంగ రవి యాదవ్ ములుగు జిల్లా మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్ మండలాల్లోని మల్లంపల్లి, ఎల్లారెడ్డి పల్లె, వెంకటాపూర్, ఇంచర్ల, బంజరు పల్లె, రామచంద్రపురం, దేవ నగర్, భూపాల్ నగర్, శివ తండా, గుర్తురు తండా మరియు కోడిసెలకుంట గ్రామాల నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని సర్పంచులు అందరూ పదవి బాధ్యతలు చేపడుతున్నందుకు వారికి నా అభినందనలు తెలుపుతున్న అని, అలాగే వారు నిరంతరం ప్రజా సమస్యల్లో పాల్గొని, ప్రజా సేవ చేయాలని, ప్రజా సమస్యలను తొలగించాలని, అలాగే గ్రామ పంచాయతీ అభివృద్ధికి బాటలు వేసి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. అలాగే సర్పంచులను గెలిపించుకోవడానికి కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నిలబడి, మంత్రి సీతక్క గారి అడుగు జాడల్లో, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోకన్న బాటలో నడిచి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు సహకార సంఘ అధ్యక్షులు బొక్క సత్తిరెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి గార్లతో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# బి జె పి, బి ఆర్ ఎస్, నాయకులు ఖబడ్దార్

**డిడి9వార్త / రామగుండం డిసెంబర్ 23:**

రామగుండం ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రామగుండం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ పై బి ఆర్ ఎస్,బి జె పి ,నాయకులు మాట్లాడిన తీరు సరైంది కాదు బి ఆర్ ఎస్ మరియు బి జె పి, నాయకులు ముగ్గురు తోడు దొంగలు ఒక ముఠాగా ఏర్పడి కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధిని చూసి జీర్ణించలేకపోతున్నారు, ఈ ముగ్గురు నాయకులకి పిచ్చికుక్కలు కరిచినట్టుగ పిచ్చి పిచ్చిగా మొరుగుతున్నారు, వీళ్ళకి గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకెళ్లి రాబిష్ ఇంజక్షన్ ఇవ్వాలని కోరుకుంటున్నాను,ఆ యా పార్టీల నాయకులు కనుక్కోలేక పోతున్నారు ప్రధాన చౌరస్తాలో వచ్చి అడ్డంగా పిచ్చి కుక్కల మాదిరి మాట్లాడుతున్నారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ గత 50 సంవత్సరాల నుండి ఎన్నడూ లేని విధంగా ఇక్కడ కనీ విని ఎరుగని రీతిలో ఈ తెలంగాణ రాష్ట్రంలో రామగుండం నియోజకవర్గం రామగుండం అంతర్గాం మండలం పాలకుర్తి మండలం అభివృద్ధిలో ముందు స్థానంలో ఉండే విధంగా చేసుకుంటూ 24 గంటలు ప్రజా క్షేత్రంలో ప్రజాసేవ చేస్తూ ముందుకు వెళ్తావున్నారు. కానీ అయన పై పూటకో పార్టీ మార్చి ఎన్నికలు వస్తే ఎవడు సూట్ కేస్ ఇస్తే వాళ్లకు సపోర్ట్ చేస్తూ, వెన్నుపోటు పొడిచేవారు ఈ బి ఆర్ ఎస్,నాయకులు రామగుండం అభివృద్ధి ప్రదాత ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పై నిన్న లేనిపోని నింద వేస్తూ బురద చల్లుతూ మాట్లాడడం జరిగింది.ప్రజలే వీరికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండేటి శంకర్ ఒక ప్రకటనలో హెచ్చరించడం జరిగింది.



# విపత్తుల నిర్వహణపై మాక్ డ్రిల్

**భూపాలపల్లి డిసెంబర్ 22 ( డిడి 9వార్త )**

విపత్తుల నిర్వహణపై మోరంచపల్లి వాగులో మాక్ డ్రిల్ నిర్వహణ వరదల వంటి విపత్తుల సమయంలో సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఎంఏ) ఆదేశాల మేరకు సోమవారం మోరంచపల్లి వాగు పరిధిలో వరదల వంటి విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై సమగ్ర మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌ను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. భారీ వర్షాల కారణంగా వరదలు రావడం, వాగులు ఉప్పొంగడం, ప్రజలు మరియు పశువులు నీటిలో చిక్కుకుపోవడం వంటి విపత్తు పరిస్థితుల్లో ప్రజలను, పశువులను కాపాడేందుకు ముందస్తు అవగహన కార్యక్రమం మాక్ డ్రిల్ ఎంతనానో ఉపయోగపడుతుందని



ఆయన తెలిపారు. వరదల సమయంలో జిల్లా యంత్రాంగం తక్షణమే ఎలా స్పందించాలి, వివిధ శాఖలు సమన్వయంతో సహాయక చర్యలను ఎలా అమలు చేయాలి అనే అంశాలపై ప్రత్యక్షంగా ప్రదర్శించారు. మోరంచపల్లి వాగులో వరద ప్రవాహంలో చిక్కుకున్న వ్యక్తులను, పశువులను సురక్షితంగా రక్షించే విధానాలు, నీటిలో కొట్టుకుపోయిన వారిని గుర్తించి బయటకు తీసుకురావడం, అవసరమైతే పరిసర కాలనీలను ఖాళీ చేయించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాలను మాక్ డ్రిల్ ద్వారా చూపించారు. అలాగే అత్యవసర సేవలు తదితర అంశాలను వివరించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, పోలీస్, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖ పాల్గొని సహాయక చర్యలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారు.

విపత్తుల సమయంలో ముందస్తు సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్ నిర్వహణ ద్వారా అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన అవగాహన పెరిగి, విపత్తు పరిస్థితుల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆశోక్ కుమార్, విజయలక్ష్మి, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్, పశు సంవర్ధక శాఖ అధికారి డా కుమార స్వామి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ బసవ ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, ఈడీఎం శ్రీకాంత్ వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అట్రాసిటీ కమిటీ వైస్ చైర్మన్ గా దబ్బేట రమేష్

**డిసెంబర్ 22( డిడి 9 వార్త )**



భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన దబ్బెట రమేష్ గత 30 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీ లో గ్రామ స్థాయి కార్యకర్త నుండి రాష్ట్ర నాయకుని గా ఇతర రాష్ట్రాల ఎన్నికల ఇంచార్జి గా అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించినందుకు ఆయన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

నాపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం కి తెలంగాణ ఐటి శాఖ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు కి ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి కి జయశంకర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ కి టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య కి టి పి సి సి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ కి చిట్యాల బ్లాక్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ కి చిట్యాల మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి కి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.






# సర్పంచ్ల ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 23:**

గ్రామాలలో కొత్తగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి దోహదపడాలని రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.ఈ మేరకు అంతర్గాం మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకారోత్సవానికి ఆయన పాల్గొని ఆత్మీయంగా సన్మానించారు.అంతర్గాం మండలంలోని అంతర్గాం, గోలివాడ, బ్రాహ్మణపల్లి, ముర్మూర్, సోమనపల్లి, ఆకెన పల్లి, ఎల్లంపల్లి, అంతర్గాం టిటిఎస్ గ్రామాలలో ఉన్న కొత్త పాలకవర్గాలతో ప్రమాణ స్వీకారం మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రజా పాలన నేపథ్యంలో ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. ఈ నేపథ్యం లోనే రైతులకు సాగు, తాగు నీరు అందించడంతోపాటు సకాలంలో పంట పండించేందుకు తగిన సహకారం అందిస్తున్నామన్నారు. అదేవిధంగా పంట దిగుబడికి సంబంధించి గిట్టుబాటు ధరను రైతులకు అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతులను సంపన్నులుగా చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టిందన్నారు. సన్న చిన్నకారు రైతులను సర్కారు అన్ని విధాలుగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. గ్రామాలలో అభివృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి సాధిస్తుందనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాలపై ముందుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదే క్రమంలో కొత్తగా ఏర్పాటైన పాలకులు ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్ది ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.



## ప్రమాణ స్వీకారం చేసిన వార్డు మెంబర్

- **శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని పందికుంట గ్రామానికి చెందిన వార్డు సభ్యులు గడ్డం భద్రయ్య సోమవారం ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, బంధువులు, మిత్రులు అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## షైన్ హై స్కూల్ లో ఘనంగా మాథ్స్ డే

**బోనకల్,డిసెంబర్22,(డీడీ 9వార్త):**

స్థానిక షైన్ హై స్కూల్ లో మాథ్స్ డే సంబరాలు చాలా ఘనంగా నిర్వహించారు,ఈ సంబరాల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు,వివిధ రకాల మాథ్స్ ప్రాజెక్ట్స్ చేసి అందరిని అబ్బుర పర్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన భాగం రాకేష్ మాట్లాడుతూ, పిల్లలు చేసిన ప్రాజెక్ట్ వర్క్స్ను మెచ్చుకున్నారు. పిల్లల్ని ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగం సేవ ఫౌండేషన్ సభ్యులు యార్లగడ్డ రవి,స్వర్ణాకర్,కరెస్పాండంట్ అన్వర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్,ప్రిన్సిపాల్ శ్వేత, గణితం భోదకులు నాగుల్ మీరా,శాంత,మల్లేశ్వరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# గిరిజన దర్బార్‌లో అర్జీలకు ప్రాధాన్యం

**భద్రాచలం, డిసెంబర్ 22 (డీడీ9 వార్త)**

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి గిరిజన దర్బార్‌కు అర్జీలు సమర్పించేందుకు వచ్చే ప్రతి అర్హ గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. సోమవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో యూనిట్ అధికారుల సమక్షంలో గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. పోడు భూముల పట్టాలు, గిరి వికాసం కింద సబ్సిడీపై కరెంటు-బోరు-మోటార్లు, స్వయం ఉపాధికి ఆర్థిక సహాయం, ఆసరా పెన్షన్లు, రోడ్డు-విద్యుత్ సౌకర్యాలు, మత్స్య సొసైటీలు, వైద్య సహాయం, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల సవరణ తదితర అంశాలపై గిరిజనులు అర్జీలు సమర్పించినట్లు తెలిపారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన అన్ని అర్జీలను ప్రత్యేక రిజిస్టరు మరియు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఐటీడీఏ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి,



మిగిలినవాటిని సంబంధిత శాఖలకు పంపిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి విడతల వారీగా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

- సర్పంచ్ జన్నే సురేష్



**చిట్యాల డిసెంబర్ 22 (డిడి 9 వార్త )**

తిరుమలాపూర్ గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ జన్నే సురేష్ అన్నారు. సోమవారం నాడు సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామపంచాయతీ అభివృద్ధిలో ఎల్లప్పుడూ భాగస్వామ్యం అవుతూ గ్రామ ప్రజలందరికీ సహాయ సహకారాలు అందిస్తూ గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా పేరు వచ్చే విధంగా ప్రజలందరి సహకారంతో అభివృద్ధి సంక్షేమ పనులు చేస్తానని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసిన తనను గ్రామస్తులు భారీ మెజారిటీతో గెలిపించినందుకుగాను ప్రజలందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు చేయడానికి ప్రజల ఆశీస్సులు ఉండాలని ప్రభుత్వం అధికారుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల అశోక్ వార్డు సభ్యులు నల్ల పద్మ,కంచర్ల వనమాల, కొర్రి సుమలత, కంచు బిక్షపతి, దాసారపు సురేష్, ఈర్ల మౌనిక,జన్నే రమేష్ పంచాయతీ కార్యదర్శి రాజేష్ కారోబార్ రాజు పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం లో పాల్గొన్నరామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 22 (డి డి 09వార్త):**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో నూతనంగా స్థానిక గ్రామపంచాయతీలలో ఎన్నుకోబడిన నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచులు వారి గ్రామాలలో ఉంటూ గ్రామ సమస్యలు ఏమున్నా తనకు విన్నవించుకోవాలని ఆ సమస్యలను తక్షణమే నేను పరిష్కారం చేస్తానని గ్రామ ప్రజలు అందరూ కూడా చిన్న పెద్ద బేధాభిప్రాయం లేకుండా గ్రామ అభివృద్ధి జరగాలంటే గ్రామంలోని ప్రతి పౌరుడు కూడా సర్పంచ్కి సాయ సహకారాలు అందిస్తూ సర్పంచ్ తోటి గ్రామ సమస్యలు ఏమున్నా చెప్పుకొని గ్రామాన్ని అభివృద్ధి దశలో తీసుకుపోయే విధంగా చేసుకోవాలని నేను కూడా గ్రామ సమస్యలను పరిష్కారం చేసి మండలంలోని గ్రామాలను అన్ని విధాలుగా ముందుకు తీసుకువెళ్లి గ్రామాలను అభివృద్ధి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, డిప్యూటీ తాసిల్దార్ మల్యాల తిరుపతి, అగ్రికల్చర్ అధికారి కల్వల సతీష్ కుమార్, మనాలి ఠాగూర్, నూతనంగా ఎన్నుకోబడినటువంటి సర్పంచులు ఆంగోత్ రవి నాయక్, మగ్గిడి స్వరూప మగ్గిడి స్వరూప శ్రీనివాస్ శ్రీనివాస్, గాదే స్రవంతి సుధాకర్, గుంట బాపు, దార వేణి సాయికుమార్, దార వేణి జ్యోతి దార వేణి జ్యోతి పరమేష్, వివిధ గ్రామాల సర్పంచులు,ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పేటలో ఘనంగా పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- లక్ష్మీదేవి పేట సర్పంచిని సన్మానించిన ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపిన కలాం ఫౌండేషన్
- శాలువాలతో సత్కరించిన గ్రామస్తులు అభిమానులు
- అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసిన సర్పంచ్, ఉప సర్పంచ్
- భారీ ఊరేగింపు బాణాసంచా పేల్చుతూ సంబరాలు



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో గ్రామ సర్పంచి పాలకవర్గం ప్రమాణస్వీకారం వైభవోపేతంగా జరిగింది. గ్రామ సర్పంచి కుమ్మకంటి ఓంశాంతి రమేష్, ఉపసర్పంచి కొండ తిరుపతి తో పాటు వార్డు సభ్యులను అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సురేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, సీనియర్ టీచర్ పెండ్యాల సలేంద్రం, నర్సింగాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సర్వర్ అహ్మద్, గ్రామస్తులు అభిమానులు సర్పంచి ఉపసర్పంచులతో పాటు వార్డు సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్య నారాయణ, నాయకులు బండ్ల రాజయ్య, చిర్ర వీరస్వామి, మూడు వీరేష్, కట్టె కోళ్ల వెంకటేష్ గ్రామస్తులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం నూతన పాలకవర్గం, సర్పంచి వంశావతి రమేష్, ఉపసర్పంచ్ కొండ తిరుపతి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళుతూ బాణాసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

# డిసెంబర్ 28–29 జనగామలో రాష్ట్ర విద్యా సదస్సు ను జయప్రదం చేయండి

- గోడపత్రిక ఆవిష్కరించిన యంఈఓ రమ



**భద్రాచలం, డిసెంబర్ 22 (డిడి9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర విస్తృత కమిటీ సమావేశాలు, రాష్ట్ర విద్యా సదస్సులు డిసెంబర్ 28, 29 తేదీలలో జనగామ పట్టణంలో ఘనంగా జరగనున్నాయి. ఈ సమావేశాల నేపథ్యంలో భద్రాచలం పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో పాఠశాల విరామ సమయంలో గోడపత్రికను మండల విద్యాధికారి తోటమల్ల రమ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్. విజయకుమార్ మాట్లాడుతూ, జనగామలో జరిగే రాష్ట్ర విద్యా సదస్సులను ఉపాధ్యాయులంతా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో ఆమోదయోగ్యమైన పీఆర్సీ, ఐదు పెండింగ్ డీఏలు, సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు, సీపీఎస్ రద్దు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, జాతీయ విద్యా విధానం-2020 సవరణ వంటి కీలక విద్యారంగ సమస్యలపై విస్తృత చర్చలు జరగనున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణపై తీర్మానాలు కూడా ఆమోదం పొందనున్నాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షురాలు పుష్పలత, పూర్ణచంద్రరావు, సాంస్కృతిక కార్యదర్శి పూసం భారతి, సీనియర్ కార్యకర్తలు నాగ సువర్చల, మమత, సరిత, విజయలక్ష్మి, సుజాత, రోజా రాణి, అమీనాబి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిష్పక్ష పాత పాలన అందిస్తా

**మహాదేవపూర్ డిసెంబర్ 22 (డిడి 9 వార్త )**

గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా నిష్పక్ష పాత పాలన అందిస్తా అని నూతనంగా ఎన్నికైన ఎడపల్లి గ్రామ సర్పంచ్ మోతే నీలారాణి అన్నారు. సోమవారం నాడు సర్పంచ్ గా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలు అని ఇపుడు అంతా ఈ గ్రామ ప్రజలే అని గ్రామ అభివృద్ధి కోసం అందరి సలహాలు సూచనలు స్వీకరిస్తాను అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ గోగుల రాజమద్దులకృష్ణ, వార్డ్ సభ్యులు కన్నూరి పద్మ రవి, చేకూర్తి శేఖర్, మోతే నాగమణి సమ్మయ్య, కుమ్మరి దుర్గభవాని, కుమ్మరి రాజమణి ఉపేందర్, కుమ్మరి రజిని కుమార్, సోన్నారి శ్యామ్ సుందర్ లతో పాటుప్రత్యేక అధికారి సుప్రజ్యోతి, గ్రామ కార్యదర్శి మహేష్, ఉన్నారు.





# జి. వెంకట స్వామి వర్ధంతి సందర్భంగా నివాళులు

- రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 22 (డిడి9 వార్త):**

మాజీ కేంద్ర మంత్రి వర్యులు జి. వెంకట స్వామి వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె. అరుణ శ్రీ జి. వెంకట స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, సెక్రటరీ ఉమా మహేశ్వర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీహరి, ఆర్ఓ ఆంజనేయులు, నగర పాలక సంస్థ అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- **5వ తరగతి మరియు 6 నుండి 9వ తరగతులకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష**
- **జనవరి 21 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అవకాశం -- ఐటీడీఏ పీఓ బి. రాహుల్**

**భద్రాచలం, డిసెంబర్ 22 (డిసి9 వార్త)**

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, అలాగే 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గురుకుల విద్యాలయాలలో ఇంగ్లీషు మాధ్యమంలో చదువుకోవాలనుకునే విద్యార్థినీ-విద్యార్థులు తమ అర్హతలను పరిశీలించుకొని 11122025 నుంచి 21 012026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు రుసుముగా రూ.100 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

దరఖాస్తు సమయంలో రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, అభ్యర్థి సంతకం,



ఆధార్ కార్డు, కుల మరియు ఆదాయ ధృవీకరణ పత్రం, వికలాంగులైతే సంబంధిత సర్టిఫికేట్ (OH/VH/HH), మొబైల్ నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు.

ప్రవేశాలకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం tgcet.cgg.gov.in మరియు tgtwgurukulam.telangana.gov.in వెబ్‌సైట్లను సందర్శించవచ్చని, లేకపోతే సమీపంలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలను సంప్రదించాలని సూచించారు. గురుకులాల్లో కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, ఇతర సౌకర్యాలు అందిస్తున్నందున అర్హులైన గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీఓ బి. రాహుల్ కోరారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

- **ప్రేమ, సామరస్యానికి ప్రతీక క్రిస్మస్**
- **ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ (22 డిడి9 వార్త )**

హేమచంద్రపురంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) అవినాష్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, లోక రక్షకుడైన ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది జరుపుకునే గొప్ప పండుగ క్రిస్మస్ అని కొనియాడారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో క్రైస్తవ సోదరులతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మతసామరస్యాన్ని పాటిస్తూ, శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఆర్ అధికారులు, సిబ్బంది భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్‌ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావులతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తొలి రోజే ప్రజా సంక్షేమం వైపు అడుగులు

- **సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్**

**బోనకల్,డిసెంబర్22, (డీడీ 9వార్త):**

గోవిందాపురం(ఏ) గ్రామంలో గ్రామ సర్పంచిగా ఇస్రం కరుణ ప్రమాణ స్వీకారం చేసిన , తోలి రోజే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సర్పంచ్ లబ్ధిదారులకు అందజేశారు. గోవిందాపురం ఏ గ్రామంలో బొబ్బిళ్ళ చుక్కమ్మకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును సర్పంచ్ కరుణ చేతుల మీదుగా అందజేయడం జరిగినది. మొదటి రోజునే సంక్షేమ కార్యక్రమం చేయటంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు,లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి ఎంపీ రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డెబోయిన ఉపేంద్ర వార్డు నెంబర్లు గండమాల రాయప్ప వడ్డెబోయిన సతీష్ వినోద్ మిగిలిన వార్డు నెంబర్లు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు కావూరి జనార్దన్ రావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం చేసిన (స్వతంత్ర )వార్డ్ మెంబర్..

- **శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు, శ్రేయోభిలాషులు.**
- **వెంకటాపురం పంచాయతీ అభివృద్ధికి తోడ్పడుతా..**



**డిసెంబర్ 22 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో గల రెండో వార్డు సభ్యులు అయినటువంటి గొర్స రాజేష్ సోమవారం వార్డు సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ స్థానిక మూడవ దశ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన రాజేష్, నలుగురు అభ్యర్థులు పోటీ పడగా..అంచనాలను తలకిందులు చేసి 63 ఓట్ల మెజార్టీతో స్వతంత్రంగా రాజేష్ గెలుపొందారు. ప్రమాణ స్వీకారం అనంతరం రాజేష్ మాట్లాడుతూ.. తనను గెలిపించిన రెండో వార్డ్ ప్రజలందరికీ తన ఎంతో రుణపడి ఉంటానని.. నమ్మకంతో గెలిపించిన ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా సకాలంలో స్పందిస్తానని.. రెండో వార్డులో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తద్వారా పాలకవర్గంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని రాజేష్ తెలిపారు.



# వి ఆర్ కే పురం నూతన సర్పంచ్ గా... దర్ర రమ్య

- **శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు, శ్రేయోభిలాషులు.**
- **కార్యక్రమంలో పాల్గొన్న వాడబలిజ సేవా సంఘం అధ్యక్షులు దర్ర దామోదర్.**

**డిసెంబర్ 22 డిడి 9 వార్త వెంకటాపురం.**


వెంకటాపురం మండలంలో గల వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా సోమవారం దర్ర రమ్య పదవి బాధ్యతలు చేపట్టారు. ఉదయం 11.30 నిమిషాలకు పాలకవర్గం చే అధికారులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ రమ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామస్తులకు, తను ఎంతగానో రుణపడి ఉంటానని.. గ్రామంలో వార్డ్ మెంబర్స్ అందరి సహకారంతో ఎటువంటి సమస్యలు ఉన్న సకాలంలో వాటిని చక్కదిద్దుతానని.. ఎవరైనా తనకు నేరుగా సమస్యలు తెలపవచ్చని, తను ఎప్పుడు ప్రజలకు అందుబాటులోనే ఉంటానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాడబలిజ సేవా సంఘం అధ్యక్షులు దామోదర్, అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ పునేమ్ శ్రీదేవి, పాలకవర్గ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలధారణ 18 సంవత్సరం వేసుకున్న సందర్భంగా పడిపూజా

- **పడిపూజ కార్యక్రమం నిర్వహించిన చిట్యాల శంకర్.**

**డిడి9వార్త/రామగుండం డిసెంబర్ 24:**

ఈరోజు స్థానిక రామాలయం అయ్యప్ప స్వామి దేవాలయంలో బాపూజీ నగర్ కు చెందిన చిట్యాల శంకర్ అయ్యప్ప స్వామి మాల 18వ సంవత్సరం వేసుకున్న సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివారికి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు భజన పడి పూజ కార్యక్రమం అయ్యప్ప స్వామి దీక్షపరులకు అల్పాహారం స్వాములకు నిర్వహించడం జరిగింది.యొక్క పడిపూజ కార్యక్రమంలో వారి అన్న శ్రీనివాస్ భవాని వారి చేతుల మీదుగా అభిషేకం కార్యక్రమం నిర్వహించారు వారి కొడుకు కన్య స్వామి కార్తీక్, గురుస్వామి హనుమంతరావు, ప్రధాన అర్చకులు రామకృష్ణ, కొమురవెల్లి రాకేష్, ప్రసాద్, చల్లా రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రాము, సురేష్, గణేష్, కుమారస్వామి, అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి దీక్షాపరులు పాల్గొన్నారు.



# గొర్రెలు, మేకలకు ప్రభుత్వం తరపున ఉచిత నట్టల నివారణ మందులు

**బోనకల్,డిసెంబర్ 22,(డీడీ 9వార్త):**

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో డిసెంబరు 23 నుండి 31 తారీకు వరకు బోనకల్ మండలం లో 22 గ్రామాల్లో పశు వైద్య సిబ్బంది చేత ఉచిత నట్టల నివారణ మందు ప్రతి గొర్రెలు,మేకలకు ఉచితంగా వేయడం జరుగుతుందని మండల పశు వైద్య అధికారి అన్వేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు,ఈ ఉచిత నత్తల మందుల పంపిణీ కార్యక్రమాన్ని గొర్రెల మేకల పెంపకందారులు సద్వినియోగించవలసినదిగా రైతులను కోరారు.



# కొలువుదీరిన కొత్త పాలకవర్గం

- **బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీదేవి పేట సర్పంచ్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో కొత్త పాలకవర్గం కొలువుదీరారు. ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామ సర్పంచి బొమ్మ కంటి వంశావతి రమేష్ తన సీట్ లో ఆ సీనులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన సర్పంచి, వార్డు సభ్యులకు పలువురు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన పొట్యాల గ్రామ విద్యార్థులు

**పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 22 (డి డి 9వార్త):**

పెద్దపెల్లి జిల్లా అంతర్గం మండలం పొట్యాల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8 వ తరగతి విద్యార్థినీలు సిరి, అశ్విని, .రత్నశ్రీ సబ్ జూనియర్ ఫుట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత తెలిపారు.ఈ నెల 24 నుండి 26 వరకు మనోహరాబాద్ మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఫుట్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు .ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయురాలుసంగీత,ఫీజికల్ డైరెక్టర్ తిరుపతి,ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాంచందర్, తిరుపతి, శ్రీధర్, లక్ష్మయ్య,శంకర్,జ్యోతివని, సునీత, బాలయ్య, తల్లితండ్రులు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.



# బాధ్యతలు స్వీకరించిన బొజ్జ శారద

- **సర్పంచి దంపతులను సన్మానించిన అనిల్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని వెల్తుర్లపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ బొజ్జ శారద జగన్మోహన్రావు సోమవారం ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖులు, గ్రామ ప్రజలు, ఫిషరీస్ మాజీ చైర్మన్ అనిల్ తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# జాతీయ పీసా మహోత్సవంలో ఐటిడిఏ భద్రాచలం జోరు

- **మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ జట్లపై తెలంగాణ జట్ల ఘనవిజయం**
- **మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లపై ఘన విజయం --. ఐటీడీఏ పీఓ బి. రాహుల్ హర్షం**




**భద్రాచలం, డిసెంబర్ 22 (డిడి9 వార్త)**

విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జాతీయ స్థాయి పీసా మహోత్సవంలో భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని క్రీడాకారులు తమ సత్తా చాటుతున్నారు. సోమవారం ప్రారంభమైన కబడ్డీ పోటీల్లో తెలంగాణ పురుషుల, మహిళల జట్లు అద్భుత ప్రదర్శనతో ఘన విజయాలను నమోదు చేశాయి. పురుషుల విభాగంలో జరిగిన మొదటి లీగ్ మ్యాచ్‌లో బలమైన మహారాష్ట్ర జట్టుతో తలపడిన తెలంగాణ జట్టు, వ్యూహాత్మక ఆటతీరుతో విజయాన్ని అందుకుంది. అటు మహిళల విభాగంలోనూ తెలంగాణ క్రీడాకారిణులు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ జట్టుపై విజయం సాధించి ముందంజ వేశారు. ఈ క్రీడా పోటీల గురించి భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ.. "జాతీయ వేదికపై మన క్రీడాకారులు రాణించడం గర్వకారణం. ఈ పోటీలు డిసెంబర్ 22 నుండి 24వ తేదీ వరకు కొనసాగుతాయి. 24వ తేదీన తుది పోరు (ఫైనల్స్) జరగనున్నాయి," అని తెలిపారు. వరుస విజయాలతో ఉత్సాహంగా ఉన్న తెలంగాణ జట్లకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే మ్యాచ్‌ల్లోనూ ఇదే జోరును కొనసాగించి ఛాంపియన్లుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

# అంగరంగ వైభవంగా సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవాలు

- **కరకగూడెం మండలంలో కొలువుదీరిన 16 పంచాయతీల సర్పంచులు**

**కరకగూడెం డిసెంబర్ 23 డి డి 9 వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో ఈరోజు 16 పంచాయతీలకు సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో సర్పంచులచే మరియు ఉపసర్పంచు, వార్డు సభ్యులతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు మరియు ఉపసర్పంచులు మాట్లాడుతూ మాకు ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించి గ్రామ అభివృద్ధికి పాటుపడతామన్నారు. గ్రామ పంచాయతీ ప్రజలకు మౌలిక వసతులు త్రాగునీరు పారిశుద్ధ్యం ఇంకా గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ ప్రజలు మాపై నమ్మకంతో మమ్ములను గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు



# నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసినమేడారం వీర్ పాల్

- **గ్రామ ప్రజలు షాల్వాలతో, పూల మాలతో గణ సన్మానం**

**డిసెంబర్ 22, పెద్దపల్లి జిల్లా డి డి 9 వార్త**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామ నూతన సర్పంచ్ గా మేడారం వీర్ పాల్ (బ్రహ్మి)ప్రమాణ స్వీకారం చేయటం జరిగింది.ఈ సందర్భంగా వీర్ పాల్ మాట్లాడుతు నా మీద నమ్మకం తో నాన్ను గెలిపించిన ప్రజలకు నేను రుణపడి ఉంటానని గ్రామభివృద్దే లక్ష్యంగా, గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లి మండలం లోనే మొదటి గ్రామంగా చెప్పుకునే విదంగా చేస్తానని, దీనికి గ్రామ ప్రజలు నాకు సహకరించాలని మీ సహకారం తో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ మేడారం వీర్ పాల్ (బ్రహ్మి )తెలిపారు.ఈ కార్యక్రమం లో నూతన ఉప సర్పంచ్, వర్డు సభ్యులు,ప్రజప్రతినిధులు, ప్రభుత్వఅధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

- **-గణిత దినోత్సవ సందర్భంగా కాకతీయ హైస్కూల్లో వేడుకలు**

**చిట్యాలడిసెంబర్ 22 ( డిడి 9 వార్త )**




చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో రామానుజన్ 138 జయంతి వేడుకలను సోమవారం నాడు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాస పోటీలను క్విజ్ కాంపిటీషన్ ను నిర్వహించి విజేతలకు విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ రామానుజన్ చిన్నతనంలోనే గణితంలో మంచి ప్రతిభ కనబరిచే వారని ఉపాధ్యాయుల ఎడల గౌరవభావంతో మెలిగేవారని ఆయన తయారుచేసిన గణిత ఫార్ములాలు ఇప్పటి నవీన గణిత శాస్త్రానికి ఉపయోగపడుతున్నాయని అందుకే ప్రతి విద్యార్థి గణితంలో ప్రతిభ కనబరిచి శ్రీనివాస రామానుజన్ ని ఆదర్శంగా తీసుకోవాలని కోరుతూ శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 1887, డిసెంబర్ 22న తమిళనాడులో జన్మించారని గుర్తు చేశారు. రామానుజన్ బ్రిటీష్ పరిపాలనా కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త అని, 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరుగా ఎదిగారన్నారు. ఈ సమావేశంలో పాఠశాల డైరెక్టర్ ఫర్హీనాజ్మి ఇన్చార్జి ఉపాధ్యాయులు మహమ్మద్ హాఫీజ్ మరియు ఉపాధ్యాయ బృందం రమాదేవి,మానస చందర్,విజేత,అనూష కవిత మొదలగువారు పాల్గొన్నారు.

# గ్రామ పాలనకు నూతన ఆరంభం

- **వాజేడు లో ఘనంగా సర్పంచుల ప్రమాణ స్వీకారం**



**వాజేడు,డిసెంబర్ 23,(డిడి9 వార్త):**
మండలంలోని గ్రామపంచాయతీల లో నూతనంగా ఎన్నికైన సర్పంచుల,వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది ఉన్నతాధికారులు,ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు
టేకులగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా చిడెం బాలకృష్ణ,
చంద్రుపట్ల సర్పంచ్‌గా అనుమల సంధ్యా రాణి,
కృష్ణాపురం సర్పంచ్‌గా పూనెం విజయ బాబు,
పేరూరు సర్పంచ్‌గా గొడ్డె సరోజినీ దేవి,
అయ్యవారి పేట సర్పంచ్‌గా మడకం బెనిని,
ధర్మవరం సర్పంచ్‌గా కాక సుమతీ,
చింతూరు సర్పంచ్‌గా తెల్లం సుమంజలి,
చెరుకూరు సర్పంచ్‌గా వాసం రాజబాబు,
పెద్ద గొల్లగూడెం సర్పంచ్‌గా బీరబోయిన పార్వతి,
గుమ్మడి దొడ్డి సర్పంచ్‌గా బోదేబోయిన భరత్,
దూలపురం సర్పంచ్‌గా విజయ లక్ష్మి,
కొంగాల సర్పంచ్‌గా అలం కల్యాణి,
వాజేడు నాగరం సర్పంచ్‌గా బోదేబోయిన స్వరూప,
పూసూరు సర్పంచ్‌గా డబ్బకట్ల సుమన్,
చీకుపల్లి సర్పంచ్‌గా గొంది సత్యనారాయణ,
ఎడ్జర్లపల్లి సర్పంచ్‌గా అట్టం మమత ప్రమాణ స్వీకారం చేశారు.

**మొరుమూరు గ్రామపంచాయతీలో మొక్కలు నాటిన మడకం సుభద్ర**

మొరుమూరు పంచాయతీలో సర్పంచ్ వార్డ్ మెంబర్లతో మొరుమూరు పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ అర్షద్ ప్రమాణం స్వీకారం చేయించారు సర్పంచ్ మడకం సుభద్ర,ఉప సర్పంచ్ కుంజా సూజాత,వార్డు సభ్యులు బి అశ్వనీ,కె శంకర్ టి దివ్య ,కె నాగమణి ఎం అనిల్ ,సిహెచ్ మల్లేష్,టి హరిత ఈ సందర్భంగా సర్పంచ్ మడకం సుభద్ర మొక్కలు నాటి ప్రకృతి పై ఉన్న మక్కువని తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు,అంతే కాదు గ్రామ పంచాయతీ లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు మొరుమూరు గ్రామ పంచాయతీ కార్యక్రమంలో సెక్రటరీ గడ్డం కార్తిక్, ఓబీసీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మల్లే దుర్గరావు,మాజీ సర్పంచ్ పూసం నరేష్, చీక్కుడు వెంకటేశ్వర్లు, పూసూరు నాగేశ్వరరావు, పసువుల లక్ష్మణ్, నక్క ముత్యారావు, దబ్బాకుల చిట్టి,మడకం తిరుపతి, చిచ్చడి రఘువులు, బోదేబోయిన చంద్రయ్య, సాదనపల్లి సుధీర్ తదితరులు పాల్గొని నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు.

# వీరభద్రారం గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన సోలం హోంపతీ..

- **తనను గెలిపించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.**
- **గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటా..**



**డిసెంబర్ 22 డిడి 9 వార్త వెంకటాపురం.**
వెంకటాపురం మండలం వీరభద్రారం గ్రామ సర్పంచ్ గా సోమవారం సోలం హోంపతి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదములు అని, వీరభద్రవరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యను తన సొంత సమస్యగా భావించి పరిష్కరిస్తానని, మన గ్రామపంచాయతీని రాష్ట్రంలోని ఆదర్శవంత గ్రామంగా మీ అందరి సహకారంతో చేస్తానని, మా లక్ష్యం ప్రజా సేవ చేయడమే.. మేము గెలిచింది ఇక్కడ ఉన్న సంపదను దోచుకోవడానికి, మార్చుకోవడానికి కాదు అని గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నిలుపుతానని.. ఎన్నికల ముందు మీకు ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వెళ్తానని.. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు ఒక రూపాయి కూడా వృధా పోకుండా ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో మీ అందరి అభిప్రాయాలు సలహాలు సూచనల మేరకు పంచాయతీ పాలకమండలి సూచనలు సలహాలతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇదేనా స్వచ్ఛ భారత్?

- **స్కూల్ ముందు చెత్త కుప్పలు.. విద్యార్థుల ఆరోగ్యంపై ముప్పు**
- **మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల ఆగ్రహం**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 22 (డిడి9 వార్త):**
గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీ లో ఉన్న కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ పరిసరాలు చెత్తకుప్పలతో నిండిపోవడం కలకలం రేపుతోంది. స్కూల్ ముందు స్థానికులు యథేచ్ఛగా చెత్త వేయడంతో పరిసరాలు తీవ్రంగా అపరిశుభ్రంగా మారాయి. దీనివల్ల విపరీతమైన దుర్వాసన, దోమలు, పందుల సంచారం పెరిగి కలరా, డెంగ్యూ వంటి ప్రమాదకర అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భావితరాలకు విద్యనందించే పాఠశాల ముందే ఇలాంటి పరిస్థితి ఉంటే విద్యార్థులు ఏం నేర్చుకుంటారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు.



ఇకనైనా అధికారులు స్పందించి స్కూల్ ముందు చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, చెత్త వేస్తున్న వారిపై ఫైన్ విధించేలా కఠిన చర్యలు చేపట్టాలని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆర్.జి–1 ఏరియాలో ఉత్తమ ఉద్యోగుల సన్మానం

- **జి.యం డి. లలిత్ కుమార్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం**



**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 22 (డిడి9 వార్త):**
సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 నుండి ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులను ఎంపిక చేసి సన్మానించనున్నారు. ఈ కార్యక్రమం ఆర్.జి-1 ఏరియాలో నిర్వహించనున్న ప్రధాన వేడుకలలో భాగంగా ఆర్.జి-1 జి.యం కార్యాలయంలో జరగనున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించబడుతుంది. ఈ వేడుకలలో రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ చేతుల మీదుగా అత్యుత్తమ సేవలు అందించిన ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసి బహుమతులు అందజేస్తూ సన్మానం చేయనున్నారు.

**ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారి వివరాలు ఇవి:**

మూలసాల రంజాన్ మియా - సపోర్ట్ మాన్, జీడికే-2 ఇంక్లైన్

తిప్పర్తి నాగేశ్వరరావు చారి - డిప్యూటీ సూపరింటెండెంట్, పర్సనల్ డిపార్ట్‌మెంట్

మిరియాల అశోక్ రావు ఎస్. - ఎస్ఈ (ఈ అండ్ ఎం), టీటీసీ

దొంతా వెంకటేశ్వర్లు - అడిషనల్ మేనేజర్, జీడికే-2 ఇంక్లైన్

ఈ సందర్భంగా ఎంపికైన ఉద్యోగులకు జి.యం చేతుల మీదుగా బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించనున్నట్లు అధికారులు తెలిపారు.



## కమిషనరేట్‌లో ఘనంగా కాకా వెంకటస్వామి వర్ధంతి

- **సేవ, క్రమశిక్షణ, నైతికతకు వెంకటస్వామి జీవితం నిదర్శనం – అదనపు డీసీపీ**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 22 (డిడి9 వార్త):**
కాకా జి. వెంకటస్వామి వర్ధంతి వేడుకలను ఈ రోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్ పోలీస్ అధికారుల తో కలిసి వెంకట స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవ, క్రమశిక్షణ, నైతికతకు జి. వెంకటస్వామి జీవితం నిదర్శనమని అన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఆర్ఐ దామోదర్, సూపరింటెండెంట్లు ఇంద్రసేన, సందీప్, సంధ్యతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన చాపల మడుగు

**చింతకాని,డిసెంబర్ 22,(డిడి9 వార్త):**
మండల పరిధిలోని తిరుమలా పురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా చాపల మడుగు వీరబాబు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బండి రామారావు, గోగుల గోగుల నర సింహారావు ,ఐతం రమేష్ ,ప్రసాద్ , జర్నలిస్టులు గుడిద పిచ్చయ్య,గం టల తిరుపతా చారి, రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లద్నాపూర్ సర్పంచ్ పదవి స్వీకారం

**మంథని డిసెంబర్ 22 (డిడి 9 వార్త);**
రామగిరి మండలంలోని లద్నా పూర్ గ్రామ నూతన సర్పంచ్ వనం రాంచందర్ రావు పదవి స్వీకార కా ర్యక్రమం శనివారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన నాయకులు గొర్రె నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ



అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని గొర్రె నరేష్ యాదవ్ సూచించారు. గ్రామ సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమా లకు ప్రాధాన్యత ఇస్తామని నూతన సర్పంచ్ తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.



## ఉప సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన మున్నూరు కాపు సంఘం నాయకులు..

**మణుగూరు.డిసెంబర్ 22 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమి తిసింగారం గ్రామపంచాయతీ లో ఉప సర్పంచ్ గా నేడు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను స్వీకరిం చిన గాండ్ల. సురేష్ ను మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు & అభినందనలు తెలియచేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..గాండ్ల. సురేష్ ప్రజా సేవలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా భగవంతుడు ఆయనకు శక్తి సామర్థ్యాలను,ఆ యురారోగ్యాలను ప్రసాదించాలని వారు తెలిపారు.

# మునిపాల సునీత అను నేను.....!!

- జనం బాటలో నడుస్తా
- ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా
- ప్రజా సమస్యలన్నీ పరిష్కరిస్తా
- మంత్రి పొన్నం సహకారంతో ప్రజా పాలన

**హుస్నాబాద్, డిసెంబర్ 22 (డిడి9 వార్త):**
మునిపాల సునీత అను నేను..... నిజమైన విశ్వాసం, విధేయత చూపు తానని హుస్నాబాద్ నియోజకవర్గం, సైదాపూర్ మండలం వెన్నేపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేశారు. మునిపాల సునీత రవి. ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ మీడియాతో మాట్లాడారు. నమ్మి ఓట్లు వేసి గెలిపించిన జనం బాటలో నడుస్తా అని అన్నారు. ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా అని తెలిపారు. ప్రజా సమ స్యలన్నీ పరిష్కరిస్తా అని మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ప్రజా పాలన సాగిస్తానని అన్నారు. వెన్నేపల్లి గ్రామ ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రతి



విషయాన్ని ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మంత్రం పాటిస్తానని ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీక రించిన సర్పంచ్ సునీతకు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలపడం కొస మెరుపు.

### దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు పరిశ్రమలో ల లో పనిచేసే

## కాంట్రాక్ట్ కార్మికులకు ఒకే రకమైన వేతనాలు చెల్లించాలి

**మంథని డిసెంబర్ 22 (డిడి 9 వార్త):**
దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు, సౌకర్యాల విషయంలో జార్ఖండ్ రాష్ట్రంలోని రాజ్ మహల్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (SCCWUIFTU) రాష్ట్ర నాయకత్వం సందర్శించడం జరిగింది. ఈ సందర్భం గా *టి.శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు మా ట్లాడుత.... కోల్ ఇండియాలోని జార్ఖండ్, రాష్ట్రంలోని ఉన్న ఓపెన్ కాస్ట్ లను, బొగ్గు పరిశ్రమలను సందర్శించి అందులో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికు




లను కలిసి వారి యొక్క వేతనాలు, ఇతర చట్టబద్ధహక్కుల ను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే దేశవ్యాప్తంగా రెండు లక్షల పదివేల మంది కాంట్రాక్ట్ కార్మికు లు వివిధ రంగాలలో నిర్వహిస్తున్నారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాం ట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నప్పటికీ వారికి రావాల్సినటువంటి హై పవర్ కమిటీ వేతనాలను యాజమాన్యాలు దేశవ్యా ప్తంగా ఉన్న బొగ్గు పరిశ్రమ లో అమలు చేయడం లేదని వారన్నారు. ఇప్పటికైనా దేశవ్యాప్తంగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కా ర్మికులందరికీ బొగ్గు రంగంలో ఉన్న కాం ట్రాక్టు కార్మికులందరికీ HPC వేతనాలు, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, లాభాలలో వాటా,8.33% బోనస్, ఇన్సూరెన్స్, హా స్పటల్, సౌకర్యం తదితర హక్కులు సౌ కర్యాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ నరేష్ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ( GLBKS FTU) రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియ న్,,(SCCWUIFTU) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న, రాష్ట్ర నాయకులు ఎస్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని గాంధీచౌక్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మంథని, డిసెంబర్ 22(డిడి 9 వార్త):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్లు ఆదివారం రాత్రి మంథని నియోజకవర్గం లో అంబరాన్ని అంటే విధంగా సాగాయి. మంథని ప్రధాన కూడలి గాంధీ చౌక్ లో పండుగ వాతావరణం నెలకొంది. కేక్ కటింగ్ తో పాటు చిన్నారుల నృత్యాలు, క్రైస్తవ గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచా యి.ఈ కార్యక్రమానికి వాక్యం ఉపదేశ కులుగా విచ్చేసిన కొండ్ర హనోక్ క్రీస్తు జన్మ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథులు గా వ్యవసాయ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న , విద్యుత్ సలహా మండలి సభ్యులు శశిభూషణ్ కాచే , మైనారిటీ వెల్ఫేర్ సీనియర్ అసిస్టెంట్ అప్పు అభిరర్, మంథని తాసిల్దార్ మహ మ్మద్ అరిఫోద్దీన్, ఆర్టీవి మెంబర్ మంథని సురేష్ , మంథని ఆర్ ఐ పిఎసిఎస్ ఎక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ , మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, హాజరై క్రిస్మస్ ఆశీస్సులు అందరి పై ఉండాలని, క్రిస్మస్ శుభాకాంక్ష లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిసిఓసి కమిటీ ప్రెసిడెంట్ ఐతు ఎలీషా, ఎంపీపీఎఫ్ కమిటీ ప్రెసిడెంట్ ఐతు దేవిడ్, వైస్ ప్రెసిడెం ట్ జయరాజు, జనరల్ సెక్రెటరీ కన్నూరి అశోక్, కోశాధికారి ఆరమల్ల దైవకృపాకర్, జోష్ని కమిటీ సభ్యులు సిహెచ్ సుదర్శన్ , కాసిపేట జోసఫ్, మంథని నవీన్, పాస్టర్లు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## మంథని నియోజకవర్గంలో నూతన సర్పంచుల అట్టహాస ప్రమాణ స్వీకారం

**మంథని, డిసెంబర్ 22(డిడి 9 వార్త):**
మంథని నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమా లు ఘనంగా నిర్వహించబడ్డాయి.
గ్రామ పంచాయతీ కార్యాలయాల ను పూలతో సుందరంగా అలంకరించ గా, నూతన సర్పంచులు అధికారికం గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్య క్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పార్టీ కా ర్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా నూతన సర్పంచు లు మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభి వృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామస్థులకు సమర్థంగా చేరవేస్తామని పేర్కొన్నారు.
ప్రమాణ స్వీకార కార్యక్రమాలు గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని సృ ష్టించాయి. బాణసంచా, నినాదాలు, అభినందన కార్యక్రమాలతో గ్రామాలు సందడిగా మారాయి. నూతన సర్పం చుల పదవీ స్వీకారంతో గ్రామాల అభివృద్ధిపై ప్రజల్లో కొత్త ఆశలు చిగు రించాయి.

# కొత్త సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు నెంబర్లు కు ,ప్రమాణ స్వీకారం

గ్రామపంచాయతీల్లో స్పెషల్ అధికారుల పాలన ఈరోజుతో ముగియనుంది. గత కొంతకాలంగా ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమితులైన స్పెషల్ అధికారులు గ్రామ పరిపాలన బాధ్యతలను నిర్వహించారు. ప్రజల నుంచి మంచి ఆదరణ పొందిన ఈ స్పెషల్ అధికారుల పాలన కాలం నేటితో ముగియడంతో, గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పూర్తిస్థాయిలో బాధ్యతలు చేపట్టనున్నారు. స్పెషల్ అధికారులు తమ పదవీకాలంలో గ్రామాల్లో మౌలిక వసతుల నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పనులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించారు. సమస్యలు ఎదురైనప్పుడు తక్షణమే స్పందించి పరిష్కారాలు చూపడంతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా సాగేందుకు వీరి పాత్ర కీలకంగా నిలిచిందని తెలిపారు.ఇకపై ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామ పాలనను ముందుకు తీసుకెళ్లనున్నారు. ప్రజాప్రతినిధుల పాలనతో గ్రామాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. స్పెషల్ అధికారుల సేవలను ప్రజలు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు



**పినపాక, డిసెంబర్, 22 (డి డి 9 వార్త) ఆర్సి:**

పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఘనంగా కొనసాగించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసం పొందిన ప్రజాప్రతినిధులు అధికారికంగా కొలువు తీరుతూ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు మండలాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఎన్నికల అధికారులు ప్రమాణాలు చేయించారు.

పినపాక నియోజకవర్గంలో మొత్తం 7 మండలాలకు గాను 118 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో బూర్గంపహాడ్ మండల పరిధిలో 18 గ్రామపంచాయతీలు ఉండగా, అశ్వాపురం మండలంలో 24 పంచాయతీలు ఉన్నాయి. మణుగూరు మండలంలో 14, పినపాక మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అలాగే కరకగూడెం మండలంలో 16, ఆళ్లపల్లి మండలంలో 12, గుండాల మండలంలో 11 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అన్ని గ్రామపంచాయతీల్లో నూతన పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో నూతన సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచులు, వార్డు సభ్యులు కూడా సర్పంచ్‌కు సహకరిస్తూ సమన్వయంతో పనిచేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రజాప్రతినిధులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ పాలన కొత్త ఉత్సాహంతో ప్రారంభమవుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.....



## ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన..

- **రంజాన్ షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయం..**

**మణుగూరు.డిసెంబర్ 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ ఎమ్ ఎస్ ప్లాంట్ వద్ద గల ఈద్గా చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు సోమవారం నాడు ముస్లిం పెద్దలతో కలిసి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు.అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ వద్ద గల ఉదా మసీదు నందు రంజాన్ షెడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సామాజిక ఐక్యత, మతసంస్కృతి పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఈ నిర్మాణాలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఈ ఈ మధుకర్,మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఎమ్ డి. రహీమ్ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, ముస్లిం నాయకులు ఎమ్ డి.ముస్తఫా ,అబ్దుల్లా, మెహబూబ్, ఎస్ కె. రహీమ్ (వార్డు మెంబర్), ఖాసిం సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం లేకుండా సింగరేణి అధికారుల రాక..

- **బుధవారంపేటలో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసిన గ్రామస్తులు**

**మంథని డిసెంబర్ 22 (డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం బుధవారంపేట గ్రామంలో సింగరేణి అధికారులు ఇండ్లకు నెంబర్లు వేసేందుకు మరోసారి గ్రామానికి రావడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ముందస్తు సమాచారం లేకుండా రావడాన్ని నిరసిస్తూ గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. గ్రామంలో ఇప్పటికే ఒకసారి ఇళ్లకు నెంబర్లు వేసేందుకు సింగరేణి రెవెన్యూ అధికారులు రావడంతో గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇది రెండవసారి అధికారులు గ్రామానికి రావడం గ్రామస్తుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైంది.

ఇళ్లకు నెంబర్లు వేయడం వల్ల భవిష్యత్తులో తమకు భూములు, నివాస హక్కులపై ఇబ్బందులు తలెత్తుతాయన్న ఆందోళనతో గ్రామస్తులు రోడ్డుపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సింగరేణి రెవెన్యూ అధికారులను తిరిగి పంపిస్తూ తమ సమస్యలు పరిష్కరించే వరకు ఇలాంటి చర్యలు చేపట్టవద్దని స్పష్టం చేశారు. గ్రామస్తుల నిరసనతో అధికారులు వెనుదిరగాల్సి వచ్చింది. ముందస్తు సమాచారం ఇవ్వకుండా, గ్రామసభ నిర్వహించకుండా ఇలాంటి చర్యలు చేపడితే సహించేది లేదని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ ఘటనతో బుధవారంపేట గ్రామంలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.



## జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 4411 కేసుల పరిష్కారం

- **రామగుండం కమిషనరేట్ పరిధిలో భారీ స్థాయిలో కేసుల రాజీ**
- **పోలీస్–కోర్టు సిబ్బంది సమన్వయంతో లక్ష్యానికి మించి కేసుల పరిష్కారం**




**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 22 (డిడి9 వార్త):**

జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 4411 కేసులు పరిష్కరించబడ్డాయి. ఇందులో ఇపెట్టీ కేసులు 2971, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 1038, ఐపీసీ 386, ఎస్ఎల్ఎల్ 16 కేసులు ఉన్నాయి. అలాగే 59 సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు రూ.53,24,105/ తిరిగి అందజేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. లోక్ అదాలత్ విజయానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

## కబడ్డీలో జాతీయ స్థాయి మహిళ క్రీడాకారిణిగా మద్దెల సాత్విక శ్రీని

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17 బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ లొ అద్భుతమైన ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన ములుగు జిల్లా కబడ్డీ క్రీడాకారిణి లక్ష్మీదేవిపేటకు చెందిన మద్దెల సురేష్ సంధ్య ల కుమార్తె మద్దెల సాత్విక శ్రీని ఈ నెల 23 నుండి 28 వరకు మహారాష్ట్ర ఆహిలియానగర్ కోకాంతం లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు హాజరు కానుంది. ఈ విషయానికి ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పైడాకుల అశోక్ ప్రెసిడెంట్ భూక్య రవీందర్ సెక్రెటరీ పోలె పాక జనార్ధన్ అదేవిధంగా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి లు చింత కృష్ణ, కట్టెకోళ్ల వెంకటేష్ గోగు రాజన్న మద్దెల నవీన్, పోరిక రాజ్ కుమార్, హర్షం రఘు , వేణు మిగతా సభ్యులందరూ మరియు లక్ష్మీదేవిపేట గ్రామస్తులు కూడా అభినందించారు,



## సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసిన రుద్రమ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని కేశవపూర్ గ్రామ సర్పంచ్ రుద్రమ అశోక్ సోమవారం ప్రమాణ స్వీకారం చేసే పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, గై అశోక్ తదితరులున్నారు.




## ఘనంగా కాకతీయ పాఠశాల లో గణిత శాస్త్ర వేత్త రామానుజన్ జయంతి వేడుకలు

**మంథని, డిసెంబర్-22, (డిడి 9 వార్త);**

మంథని కాకతీయ హై స్కూల్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గణితానికి చేసిన సేవలను గురించి పాఠశాల ప్రిన్సిపల్, గణిత ఉపాధ్యాయుడు ప్రదీప్ రెడ్డి తెలియజేశారు. గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రము, అనంత శ్రేణులు, నిరంతర భిన్నాలు, త్రికోణమితి వంటి రంగాలలో శాస్త్రీయ శిక్షణ లేకపోయినా తనదైన శైలిలో గణిత సమస్యలకు పరిష్కారం కనుగొన్నారు అని అన్నారు. రామానుజన్ నెంబర్ 1729 అని దీనిని రెండు విభిన్న విధాలుగా, రెండు ఘనాల మొత్తముగా వ్యక్తపరచవచ్చు అన్నారు. ఆయన అతి చిన్న వయసులో చనిపోవడం భారతదేశానికి తీరని లోటు అన్నారు. ఆయన జన్మదినోత్సవాన్ని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం గణిత ఉపాధ్యాయులందరికీ ఒక ప్రేరణ అన్నారు. అనంతరము ఆయన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి గణిత ఉపాధ్యాయులకు పిల్లలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లలందరూ గణితానికి సంబంధించి అనేక ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అనేక గణిత సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పలువురిని అలరించారు. గణిత రంగోలి మ్యాథమెటిక్స్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు దేవేందర్ ఆర్గనైజర్ గా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి. శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని, పాఠశాల గణిత ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి సిపిఎం పార్టీలోకి చేరికలు

**బోనకల్,డిసెంబర్ 22,(డిడి9 వార్త):**

మండల పరిధిలో ఆల్లపాడు గ్రామంలో ప్రమాణస్వీకారం రోజే సోమవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సిపిఎం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిల్లారూ సురేష్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు, పార్టీలో చేరిన వారు కందుల సత్యం దొంతిబోయిన తిరుపతి మరిదు ధన మూర్తి,మరీదు పరుశురాం,మరీదు చిన్న సైదులు ఉన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ చేసే పోరాటాలకు ఆకర్షితులై సిపిఎం పార్టీలో చేరుతున్నామని అన్నారు,చేరిన వారికి పార్టీ ఎల్లప్పుడూ కంటికి రెప్పలా చూసుకుంటామని తెలియజేశారు. మాజీ సర్పంచ్ పారా లక్ష్మీనారాయణ పారా ఉమా మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు సర్పంచ్ బండి సైదమ్మ శాఖ కార్యదర్శి బండి నాగేశ్వరరావు పుల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి...

- **పెద్దపల్లి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించే దిశగా అడుగులు...**
- **క్రైస్తవులకు ప్రభుత్వం అండగా ఉంటుంది...**
- **పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**మంథని డిసెంబర్ 22 (డిడి 9 వార్త):**

పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10వ వార్డు లోని క్రిస్టియన్స్ స్మశాన వాటిక ప్రహరీ గోడ మరియు మురికి కాలువ నిర్మాణం కోసం ₹52 లక్షల రూపాయల నిధులతో మున్సిపల్ కమిషనర్ మరియు స్థానిక నాయకులతో శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు


అనంతరం పెద్దపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ 27, 28వ వార్డులల్లో రూ.93.51/లక్షల రూపాయలతో శ్రీనిక హాస్పిటల్ నుండి సుభాష్ నగర్ చౌరస్తా వరకు నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు సిసి డ్రైన్ నిర్మాణం మరియు ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ పరిశీలన చేసి పెద్దపల్లి పట్టణంలోని ఆర్డిఓ ఆఫీస్ వద్ద రూ.2.95 కోట్లతో 1700 kL సామర్థ్యం గల RCC ELSR నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు మరియు చందపల్లిలోని డబల్ బెడ్ రూమ్ ల వద్ద రూ.103.00 లక్షలతో 500 KL సామర్థ్యం గల RCC ELSR నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

**ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..**

పెద్దపల్లి పట్టణ అభివృద్దె ద్యేయంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే సోమవారం రోజున రంగంపల్లి లోని క్రిస్టియన్ స్మశాన వాటికకు రూ.52 లక్షల నిధులతో ప్రహరీ గోడ అలాగే మురికి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేసుకోవడం జరిగిందని చీకురాయి రోడ్ వేడెల్పు మరియు సెంట్రల్ లైటింగ్ తో ఆధునికరించడం తెనుగువాడ పెద్దమ్మ నగర్ నుండి పెద్ద కాలువ వరకు మరియు అవుసుల బావి నుండి చందపల్లి వరకు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి కావస్తున్నాయి అని సంక్రాతి వరకు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావడనికి ప్రయత్నం చేయడం జరుగుతుందని పట్టణంలోని కూరగాయల మార్కెట్ రానున్న అతి కొద్ది రోజుల్లో ప్రభుత్వ అనుమతులు రాగానే మార్కెట్ పనులు కూడా మొదలు పెడతామని అన్నారు అలాగే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పెద్దపల్లి పట్టణానికి మరో 63 కోట్ల రూపాయలు అలాగే 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని పట్టణంలో అన్ని వార్డుల్లో అవసరం ఉన్నచోట నిధులు ఉపయోగించి పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. అనంతరం ఇటీవల సుభాష్ నగర్ లో నిర్మించిన బీటీ రోడ్డు పనులను అలాగే స్థానిక ఆర్డిఓ ఆఫీస్ లో గల పాత వాటర్ ట్యాంక్ కూల్చివేత పనులు మరియు చందపల్లి డబల్ బెడ్ రూంల వద్ద నూతనంగా నిర్మిస్తున్న 500 KL సామర్థ్యం గల నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది,మాజీ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలో ప్రమాణ స్వీకారం_ _ _

- **లద్నాపూర్ లో అలరించిన మహిళా వార్డు సభ్యురాళ్ళు**



**మంథని, డిసెంబర్ 22 (డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో మహిళా సాధికారతకు నిదర్శనంగా నిలిచే ఘట్టం చోటుచేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అందించిన బతుకమ్మ చీరను ధరించి, నూతనంగా ఎన్నికైన మహిళా వార్డు సభ్యురాలు ఘనంగా ప్రమాణ స్వీకారం చేయడం గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రభుత్వం మహిళల గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో అందించిన బతుకమ్మ చీరను ప్రమాణ స్వీకార వేడుకలో ధరించడం ద్వారా ప్రభుత్వ పథకాల పట్ల విశ్వాసాన్ని, మహిళల పట్ల ఉన్న నిబద్ధతను చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అభినందనలు తెలిపారు. మహిళా వార్డు సభ్యురాలు మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి, సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో మంచి ఆదరణ పొందుతున్నాయని ఈ కార్యక్రమం మరోసారి రుజువు చేసింది. బతుకమ్మ చీరలో ప్రమాణ స్వీకారం లద్నాపూర్ గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

# ఓడినా ప్రజల మనసు గెలుచుకుంది

- **ఇచ్చిన మాట నిలబెట్టుకున్న అభ్యర్థి**
- **సొంత ఖర్చులతో డ్రైనేజీ మరమ్మత్తులు చేయించిన కృష్ణవేణి**
- **హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు**

**భద్రాచలం, డిసెంబర్ 22 (డిడి9 వార్త)**

ఎన్నికల సమయంలో ఓట్ల కోసం హామీలు ఇవ్వడం, గెలిచిన తర్వాత వాటిని విస్మరించడం రాజకీయాల్లో సర్వసాధారణం. కానీ భద్రాచలం 1వ వార్డులో మాత్రం అందుకు భిన్నమైన దృశ్యం కనిపిస్తోంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ, తన వార్డు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఎ.కృష్ణవేణి తన ఉదారతను చాటుకున్నారు. ఎన్నికలకు ముందు 1వ వార్డు కాలనీవాసులు ఒక వినూత్న నిరసన చేపట్టారు. "మాకు ఓటుకు నోటు వద్దు.. కేవలం డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తే చాలు" అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆ సమయంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న కృష్ణవేణి గారు స్పందిస్తూ.. "ఎన్నికల్లో ఫలితం ఏదైనా, గెలిచినా ఓడినా మీ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాను" అని కాలనీవాసులకు మాట ఇచ్చారు. ఎన్నికల్లో ఆమె విజయం సాధించలేకపోయినప్పటికీ, ఆ ఓటమి ఆమె సేవా దృక్పథాన్ని ఆపలేకపోయింది. కాలనీలో మురుగునీరు నిలిచిపోయి భక్తులకు, స్థానికులకు ఇబ్బందిగా మారిన విషయాన్ని గమనించిన ఆమె, తాజాగా తన సొంత ఖర్చులతో డ్రైనేజీ మరమ్మత్తు పనులను పూర్తి చేయించారు. రాజకీయాల్లో నైతిక విలువలు పాటిస్తూ, పదవి లేకపోయినా ప్రజల కష్టాల్లో తోడు నిలిచిన కృష్ణవేణి గారికి, ఆమె తండ్రి మురళి అయ్యగారికి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. "మాట ఇచ్చి తప్పే నాయకుల మధ్య, ఓడినా సాయం చేసిన ఆమె గుణం అందరికీ ఆదర్శం" అని స్థానికులు కొనియాడారు.



# శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన ఈ పదవికి.. నిష్పక్షపాతంగా పాలన అందిస్తా..

- **మేజర్ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తా..**



**డిసెంబర్ 22 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా సోమవారం ఉదయం 11.30 నిమిషాలకు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్వమత ప్రార్థనల మధ్యన అధికారులచే ప్రమాణస్వీకారం చేసిన తాటి సరస్వతి, ఉప సర్పంచ్ షేక్ షరీఫుద్దీన్, వార్డ్ మెంబర్లు.

**నిష్పక్షపాతంగా పాలన అందిస్తా.**

ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ తాటి సరస్వతి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని, వెంకటాపురం గ్రామపంచాయతీ ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, మీ అందరి సహకారంతో మన గ్రామ పంచాయతీని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని.. గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నిలుపుతానని, తన ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని.. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు ఒక రూపాయి కూడా వృధా పోకుండా ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో మీ అందరి అభిప్రాయాలు సలహాలు సూచనల మేరకు పంచాయతీ పాలకమండలి సూచనలు సలహాలతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని ఆమె తెలిపారు.

**నా శక్తి మేర అభివృద్ధి చేస్తా..**

ఉప సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం షేక్ షరీఫుద్దీన్ (సన్నీ) మాట్లాడుతూ.. ఉప సర్పంచ్ గా ఎన్నుకున్న పాలకవర్గానికి.. తనను వార్డు నెంబర్ గా గెలిపించిన మండల ప్రజలకు ధన్యవాదాలు అని, తనకు వచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటూ తన శక్తి మేర వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడతానని.. అందరితో కలిసి సమిష్టి నిర్ణయం తీసుకొని తాము అందరం వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, వెంకటాపురంలో ప్రజలకు ఏ సమస్య ఉన్న.. సర్పంచ్ తో పాటు తను కూడా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్స్ తోపాటు, గ్రామపంచాయతీ సెక్రటరీ, సిబ్బంది, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం..

- **గ్రామాలలో నెలకొన్న పండుగ వాతావరణం**
- **ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం..**

**మణుగూరు.డిసెంబర్22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని 14 గ్రామపంచాయతీల లో సోమవారం నాడు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా జరిగింది.అధికారులు వారితో ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించిన సర్పంచులు, ఉప సర్పంచులు మాట్లాడుతూ.. ప్రజలు మాకు ఇచ్చిన అవకాశాన్ని గురుతర బాధ్యతగా స్వీకరించి గ్రామ అభివృద్ధి కి పాటుపడతామని హామీ ఇచ్చారు. ప్రజల మౌలిక సదుపాయాలైన తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం,రహదారులు ఇంకా గ్రామాలలో నెలకొన్న అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని వారు తెలిపారు.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు మండలం లోని మేజర్ గ్రామపంచాయతీలైన సమితిసింగారం, కూనవరం పంచాయతీలలో సోమవారం నాడు జరిగిన నూతన సర్పంచుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందుగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు వారి గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజా సమస్యలు ఏమున్నా తనకు తెలియచేయాలని తక్షణమే వాటి పరిష్కారానికి కృషిచేస్తామని, గ్రామ ప్రజలు అందరూ తమ గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్, వార్డు సభ్యులకు తమ సహాయ సహకారాలు అందించి గ్రామాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తోపాటు అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



# ముత్తారం కస్తూర్బా పాఠశాలలో ఘనంగా మ్యాథ్స్ డే వేడుకలు

- **'మ్యాథ్స్ డే' అక్షరాల కూటమితో అలరించిన చిన్నారులు**

**మంథని డిసెంబర్ 22 (డిడి 9 వార్త);**

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మ్యాథ్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు గణిత శాస్త్ర ప్రాముఖ్యతను చాటిచెప్పేలా పలు కార్యక్రమాలు చేపట్టారు.

కార్యక్రమంలో భాగంగా చిన్నారులు 'మ్యాథ్స్ డే' అనే అక్షరాలతో కూటమిగా ఏర్పడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థినుల సృజనాత్మక ప్రదర్శనకు ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రశంసలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గణిత శాస్త్రం దైనందిన జీవితంలో ఉన్న ప్రాధాన్యత, సంఖ్యల ఉపయోగం, తర్కశక్తి పెంపొందించడంపై అవగాహన కల్పించారు. మ్యాథ్స్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు విద్యార్థినుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ వేడుకలో ప్రత్యేక అధికారి స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థినులను అభినందించారు.






# పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితులకు అప్పగించిన మరిపెడ పోలీస్ లు

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 22:**

మరిపెడ మండలం జామ్లా తండాకు చెందిన పార్వతీ మరిపెడ మండల కేంద్రంలో రెండు గంటల క్రితం తన సెల్ ఫోన్ ను పోగొట్టుకుంది.విషయాన్ని మరిపెడ సీఐ రాజ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం తో వెంటనే స్పందించిన సీఐ పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను టెక్నాలజీ సహాయం తో రెండు గంటల్లో బాధితురాలికి అప్పగించారు.బాధిత కుటుంబ సభ్యులతో పాటు బాధితురాలు మరిపెడ సీఐ కి కృతజ్ఞతలు తెలిపారు..

# గోదావరిఖనిలో కూల్చివేతలు ఆపాలి : కొండపర్తి సంజీవ్ కుమార్

- **అభివృద్ధి పేరుతో అక్రమ కూల్చివేతలపై బీజేపీ ఆగ్రహం**



**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 22 (డిడి9 వార్త):**

గోదావరిఖనిలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న కూల్చివేతలను తక్షణమే ఆపివేయాలని బీజేపీ నాయకుడు కొండపర్తి సంజీవ్ కుమార్ డిమాండ్ చేశారు. అక్రమంగా, చట్ట విరుద్ధంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ కూల్చివేతలు చేయడాన్ని బీజేపీ సహించబోదని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని, ఇకనుంచి రామగుండం పరిధిలో ప్రతి కూల్చివేతను ప్రశ్నిస్తామని హెచ్చరించారు.

# ఆలుబాక సర్పంచ్ గా పూజారి ఆదిలక్ష్మి..

- **ఘనంగా ప్రమాణ స్వీకారం..**
- **పంచాయతీని అభివృద్ధి మార్గంలో నడిపిస్తా..**

**డిసెంబర్ 22 డిడి 9 వార్త వెంకటా-పురం.**

వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామం పంచాయతీ సర్పంచ్ గా సోమవారం ఉదయం పూజారి ఆదిలక్ష్మి, ఉప సర్పంచ్ గా గార లాలయ్య ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కార్యక్రమంలో సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. తను నమ్మి ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ.. అందరం కలిసి ఆలుబాక పంచాయతీని అభివృద్ధి పథంలో నడుపుదామని, వార్డ్ మెంబర్స్, ఉప సర్పంచ్, సెక్రటరీ అందరూ కలిసి సమిష్టి నిర్ణయాలు తీసుకొని.. ప్రజలకు ఉపయోగపడే విధంగా పాలన చేద్దామని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా తను నిత్యం అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బి.ఆర్.ఎస్ వెంకటాపురం మండల అధ్యక్షుడు గంప రాంబాబు, బి.ఆర్.ఎస్ నాయకులు ముస్తఫా, ముజఫర్, తోటపల్లి పవన్, ఇతర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాఫెడ్ హాస్టల్ పూర్వ విద్యార్థిని & విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**డిసెంబర్ 22 డిడి9 వార్త వెంకటాపురం.**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం పరిధిలోని కాఫెడ్ హాస్టల్‌లో పూర్వ విద్యార్థిని & విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. చదువు పూర్తిచేసి వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.




ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా చెన్నం రాజు వ్యవహరించి, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నడిపించారు. విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మలిచే అత్యంత శక్తివంతమైన ఆయుధమని, విద్యార్థి దశలో ఉపాధ్యాయులు ఇచ్చే మార్గనిర్దేశమే భవిష్యత్తుకు పునాది అవుతుందని ఆయన తన అధ్యక్ష ప్రసంగంలో తెలిపారు. పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా కాఫెడ్ డైరెక్టర్స్‌కు, ఉపాధ్యాయులకు విద్యార్థులచే ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల విద్యా ప్రగతికి, క్రమశిక్షణకు విశేష కృషి చేసిన కాఫెడ్ సంస్థ ప్రతినిధులను, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో కాఫెడ్ సంస్థ డైరెక్టర్స్ జాయ్ బ్రదర్, మోషేజ్ బ్రదర్, లూద్దు రాజ్ బ్రదర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ, కాఫెడ్ హాస్టల్ విద్యార్థులకు కేవలం ఆశ్రయం మాత్రమే కాకుండా, మంచి భవిష్యత్తుకు దారి చూపే కేంద్రంగా మారిందన్నారు. పూర్వ విద్యార్థులు ఈ స్థాయికి చేరుకోవడంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమని కొనియాడారు.

ఉపాధ్యాయులు హనుమంత్, స్వరూప, ఉషారాణి, నరేష్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడటం తమకు లభించిన గొప్ప సంతృప్తి అని తెలిపారు. ప్రస్తుత విద్యార్థులు క్రమశిక్షణ, కష్టపడి చదివే తత్వాన్ని అలవర్చుకుంటే తప్పకుండా విజయం సాధిస్తారని సూచించారు.

ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తమ చదువు రోజులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తమ జీవితాల్లో ఎదురైన అనుభవాలు, సాధించిన విజయాలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకుంటూ వారికి మార్గదర్శకులుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థినులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా కాఫెడ్ హాస్టల్ కుటుంబ సభ్యుల మధ్య అనుబంధం మరింత బలపడిందని పాల్గొన్నవారు.



# బిఆర్ స్ అదినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదివారం ప్రెస్ మీట్ లో ...

- **గోదావరి మీద ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జల దోపిడి చెస్తూనాన్నాడని మళ్ళీ ప్రాంతీమ విబేదాలు సృషించే ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు.**
- **కరకగూడెం తెలుగుదేశం పార్టీ. మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ .**

**కరకగూడెం , డిసెంబర్ 22**
**(డి డి 9 వార్త )**

కరకగూడెం మండల పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ. మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ . విలేకర్లసమావేశంలో మాట్లాడుతూ.. గతంలో తెలుగు దేశం పార్టీ ,చంద్రబాబు నాయుడి వారిపై అబద్ధపు ప్రచారాలు చెసి, కెసీఆర్ అదికారంలోకి వచ్చారు,మరల అవే అబద్దపుప్రచారాలతో సెంటిమ్ంట్ ను రాజేసి అదికారంలోకి రావాలని చూస్తూన్నాడు. దినిని ప్రజలు నమ్మరని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు వెల్లి కుర్చీ వేసుకోని ప్రాజేక్టులను పూర్తి చెస్తానని 10 సంత్సరములు అదికారం లో ఉండి ఎందుకు చెయ్యలేదు. కెసిఆర్ 10 సంత్సరాల పాలనలో కోట్ల రుపాలు చేతులు మారాయిని తన కూతురు కవిత దుమ్మెత్తి పోస్తుంచే వాటికి సమాదానం చెప్పకుండా 20 సంత్సరాల క్రింద ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారిని విమర్శించటేమని ప్రశ్నించారు. అదికారం కోల్పోయాక 2 సంపత్సరాలు ఫాంహూస్ లో పడుకోని మరల ప్రజలలో భావోద్వేగాలను రెచ్చగోటి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తూన్నారని తెలిపారు. రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు అవుతున్న ఇంకా చంద్రబాబును విమర్శించట మేమి ..? విశాఖపట్నంలో చంద్రబాబు ప్రభుత్వం పరిశ్రమల కోసం ఎంఓయూ చెసుకున్నవాటిలో అటేండర్ల పేర్లు కూడా ఉన్నాయని కేసీఆర్ మాట్లాడారు.అలాంటి పేర్లతో ఎంఓయూలు మీ స్నేహితుడు జగన్ మెహన్ రెడ్డిహయం లోనె జరగాయని కెసిఅర్ కు గుర్తుచెస్తూన్నాము.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర st సెల్ ఉపాధ్యక్షులు పాయం లక్ష్మినారాయణ గారు మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికల్లో కోన్ని సీట్లు బీఆర్ స్ కు వచ్చినవని ఫామ్ హౌజ్ నుండి కెసిఆర్ బయటికి వచ్చి చంద్రబాబు ను విమర్శించటంసిగ్గుచెటని ,నీమాయ మాటలు ప్రజలు నమ్మరని అన్నారు. కెసీఆర్ 2సంవత్సరాలు ఫామ్ హౌజ్ లో పండుకోని ఈ రోజు బయిటకి వచ్చి , నిరంతరం ప్రజలకోసం కష్టపడే విజన్ ఉన్న మా లీడర్ చంద్రబాబు నాయుడు గారిని విమర్శించే నైతికత లేదన్నారు... ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రమాణ స్వీకారానికి శ్రీకారం

**చర్ల, డిసెంబర్ 22 (డిడి 9 వార్త)**

గ్రామపంచాయతీ కార్యాలయం చర్ల లో సోమవారం చర్ల మేజర్ పంచాయతీకి ఎన్నికైన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఎన్నికల అధికారి ఈదయ్య అధ్యక్షతన నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఈదయ్య మాట్లాడుతూ నేటి నుండి నూతన పాలకవర్గ సభ్యుల పదవీ బాధ్యతలు ప్రారంభమవుతున్నాయని ఆయన తెలిపారు. గత ఐదేళ్లకాలంలో పాలకవర్గ సభ్యుల పదవీకాలం పూర్తయిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరగడం వలన పంచాయతీల బాధ్యతను ప్రత్యేక అధికారులకు అప్పగించారని తెలిపారు. ఇప్పటినుండి గ్రామ పంచాయతీల బాధ్యతలు, వాటి అభివృద్ధిపై దృష్టి పెట్టి పంచాయతీ కి కేటాయించిన నిధులను గ్రామాభివృద్ధి చేసే విధంగా సద్వినియోగం చేసుకోవాలని, ప్రజా సమస్యలను తీర్చాల్సిన బాధ్యత వారిపైనే ఉందని అన్నారు. తదనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చర్ల పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, వార్డు మెంబర్లు పాసికంటి సంధ్య, కట్టం కన్నారావు, కుక్కడపు రాజేశ్వరి, ఇర్పవడ్ల నవీన, కల్లూరి మహేంద్ర, వేల్పుల శివ, మచ్చ రాణి, యలం రమేష్, ముత్యాల శివప్రసాద్, పలక పుష్పవతి, వరదల వరలక్ష్మి, పొడుపుగంటి సమ్మక్క, గుండేపూడి భాస్కరరావు, సింగ సంతోష్, కట్టం స్పందన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, స్థానికులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.






# నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వమే రక్షణ కలిగించాలి

- **ప్రాజెక్టులపై ఇంజనీర్లు ఇచ్చిన ఫిర్యాదులను ఎఫ్ఐఆర్ చేసి విచారించాలి..**
- **చెక్ డ్యామ్‌ల పేల్చివేతలపై ఎంక్వైరీ కమీషన్‌ను వేస్తాం..**
- **రామన్ మెగాసేసే అవార్డు గ్రహీత, వాటర్ మ్యాన్ ఆఫ్ ద ఇండియా రాజేంద్ర సింగ్..**

**మంథని డిసెంబర్ 22(డిడి 9 వార్త);**

తెలంగాణలోని నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వమే రక్షణ కలిగించాలని రామన్ మెగాసేసే అవార్డు గ్రహీత, వాటర్ మ్యాన్ ఆఫ్ ద ఇండియా రాజేంద్ర సింగ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమన్‌పల్లిలో ఇటీవల ధ్వంసమైన చెక్ డ్యామ్‌ను సోమవారం సాయంత్రం తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి. ప్రకాశ్, ప్రజానిఘా వేదిక ప్రతినిధి వీవీ.రావు, మానేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు నోముల శ్రీనివాస్రెడ్డి, వాక్ ఫర్ వాటర్ సంస్థ నిర్వాహకుడు కరుణాకర్‌రెడ్డి, జర్నలిస్టు సలీంలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేంద్రసింగ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నీరు వృధాగా వెళ్లకుండా ప్రజలకు సమృద్ధిగా ఉపయోగపడే విధంగా అనేక సాగు నీటి ప్రాజెక్టులను నిర్మించారన్నారు. ప్రజల ప్రయోజనం



కోసం నిర్మించిన సాగు నీటి ప్రాజెక్టులను ఏ ప్రభుత్వం వచ్చినా వాటిని సంరక్షించి సాగునీటిని అందించాల్సి ఉండగా తెలంగాణలో ప్రస్తుతం అందుకు విరుద్ధంగా జరుగుతున్నదన్నారు. డిసెంబర్ మాసంలో ఇరిగేషన్ ప్రాజెక్టులైనా.. చెక్ డ్యామ్‌లైనా కూలే అవకాశముండదన్నారు. దీనికి తోడు శిథిలాలు సైతం దిగువకే వెళ్తాయి తప్ప ఎగువ భాగంలో పడి ఉండవని సోమవారం తాము పరిశీలించి తనుగుల, అడవిసోమన్‌పల్లి చెక్ డ్యామ్‌లు ధ్వంసమైనట్లుగానే తాము భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని సాగు నీటి ప్రాజెక్టుల సంరక్షణ బాధ్యత ప్రభుత్వంతో పాటు రైతులు, ప్రజలదేనన్నారు. సాధారణంగా నీరు లీకేజీ అయినా, బుంగలు పడ్డా శిథిలాలు అన్ని కిందికే పోతాయన్నారు. టన్నుల కొద్ది శిథిలాలు వెనక్కి పడి ఉండటం అంటే ఇది ఖచ్చితంగా బ్లాస్టింగేనన్నారు. తాము ఎన్నో చెక్ డ్యామ్‌లను కట్టించామని.. మరెన్నో చెక్ డ్యామ్‌లు చూశామని.. కానీ ఇలా పేల్చివేతలు జీవితంలో చూడలేదన్నారు. తెలంగాణలో మేడిగడ్డ ధ్వంసంపై, పెద్దపల్లి మండలం మూలసాల చెక్ డ్యామ్ పేల్చివేత యత్నం, తనుగుల, అడవిసోమన్‌పల్లి చెక్ డ్యామ్‌ల ధ్వంసంపై పోలీసులకు ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫిర్యాదులు ఫిర్యాదులుగానే ఉన్నాయి తప్ప ఎలాంటి విచారణ జరగడం లేదని తెల్పిందని, ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఎవరైతే వీటిని పేల్చి వేశారో.. పేల్చి వేతకు యత్నించారో అలాంటి దోషులను పట్టుకొని పోలీసులు కఠినంగా శిక్షించాలని.. జైళ్లలో వేయాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల ధ్వంసంపై ప్రభుత్వం విచారణ కమీషన్‌ను వేయాలని డిమాండ్ చేశారు. రైజింగ్ తెలంగాణ అంటున్న తెలంగాణ ప్రభుత్వం సాగునీటి రంగంలో రైజింగ్‌లో ఉండకుండా.. ఏ రంగంలో ముందున్నా అది పెద్దగా ఫలితాలను చూపించదన్నారు.


# సర్పంచ్ అనే నేనూ....

- పంచాయితీల్లో కొలువుదీరిన నూతన పాలకవర్గాలు
- 22 గ్రామపంచాయతీల్లో ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు
- నూతన సర్పంచుల చేత ప్రమాణ స్వీకారం చేయించిన ప్రత్యేక అధికారులు
- గ్రామాభివృద్ధి లక్ష్యంగా పాలన కొనసాగిస్తామని సర్పంచుల హామీ
- సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



**బోనకల్,డిసెంబర్ 22,(డిడి9 వార్త):**

మండలంలో అట్టహాసంగా సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవాలు జరిగాయి.కొత్త సర్పంచులు శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు.దీంతో రెండేళ్ల పాటు సాగిన ప్రత్యేకాధికారుల పాలనకు తెరపడింది. మండలంలో 22 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అందులో కలకోట గ్రామ పంచాయతీ ఏకగ్రీవం అయ్యింది,ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగా సోమవారం కలకోట గ్రామ నూతన సర్పంచ్ గా పైడిపల్లి అనిత,ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల చేత అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు,అధికారుల సమక్షంలో మిగిలిన గ్రామ సర్పంచులు,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు,బోనకల్ సర్పంచ్ గా భానోత్ జ్యోతి,ఉప సర్పంచ్ గా కొండాతో పాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు.రావినూతల పంచాయితీ సర్పంచ్ గా భూక్యా భద్రం సర్పంచ్ గా,మిగిలిన వార్డ్ మెంబర్ లు ప్రమాణ స్వీకారం చేశారు,జానకీపురం సర్పంచ్ గా కర్లకుంట సులోచన,నారాయణపురం సర్పంచ్ గా కొంగల శ్రీనివాసరావు, చిన్నబీరవల్లి సర్పంచ్ గా సంద్ర సరిత, సీతనగరం సర్పంచిగా కొమ్ముగిరి బిక్షమయ్య,రాపల్లీ పల్లి సర్పంచ్ గా తాళ్లూరు వెంకట్రావమ్మ,బ్రాహ్మణపల్లి సర్పంచ్ గా ఈది కనకతార,రాయన్నపేట గ్రామ సర్పంచ్ గా కర్నాటి రామ కోటేశ్వరరావు ,ఆళ్లపాడు సర్పంచ్ గా తెల్లబోయిన నాగేశ్వరరావు,గోవిందపురం(ఏ) సర్పంచ్ గా ఈస్త్రం కరుణ,మోటమర్రి సర్పంచు గా మర్రి సురేష్, గోవిందపురం (ఎల్) సర్పంచ్ గా మంద కరుణ, లక్ష్మీపురం సర్పంచ్ గా మర్రి సిలువ, తూటికుంట్ల సర్పంచ్ గా తుళ్లూరు లక్ష్మీనరసయ్య, గార్లపాడు సర్పంచిగా తాత లక్ష్మీనారాయణ, రామాపురం సర్పంచ్ గా మంద మంగమ్మ, చిరునోముల సర్పంచ్ గా అనుమోలు చంద్రకళ,చొప్పకట్లపాలెం సర్పంచ్ గా కాటేపల్లి అశ్విని,ముష్టికుంట్ల సర్పంచుగా పిల్లలమర్రి నాగేశ్వర రావు, పెద్దబీరవల్లి సర్పంచ్ గా చింతలచెరువు కోటేశ్వరరావులు చేత అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు,వీరితో పాటు ఆయా గ్రామ ఉపసర్పంచ్లు,వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం లో పాల్గొన్నారు,గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజల తమకు అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తామని ఆయా గ్రామ సర్పంచులు తెలిపారు.ఈ సందర్భంగా పెద్దలు, పార్టీ నాయకులు ఆయా గ్రామ సర్పంచులను పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ప్రతి పంచాయతీ వద్ద ఆయా గ్రామ ప్రజలు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,



# లక్ష్మీపురం గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- సర్పంచ్‌గా బాదాం వెంకటేశ్వర రెడ్డి, ఉప సర్పంచ్‌గా యారం పున్నరెడ్డి ప్రమాణస్వీకారం.
- కార్యక్రమానికి హాజరైన మాజీ జడ్పీటీసీ దంపతులు కామిరెడ్డి శ్రీలత – రామకొండారెడ్డి

**బూర్గంపహాడ్/లక్ష్మీపురం డిసెంబర్ 22 డిడి 9 వార్త**

బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఘనంగా ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్‌గా బాదాం వెంకటేశ్వర రెడ్డి, ఉప సర్పంచ్‌గా యారం పున్నరెడ్డి, అలాగే వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ దంపతులు కామిరెడ్డి శ్రీలత –రామకొండారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, బంధుమిత్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోగికి పునర్జన్మ ఇచ్చిన వైద్యులు దేవుళ్ళతో సమానం

- గొంతు కోసుకున్న యువకుడికి పునర్జన్మను ప్రసాదించిన భద్రాద్రి ప్రభుత్వ వైద్యులు
- గోల్డెన్ అవర్‌లో సాహసోపేత శస్త్రచికిత్సతో ప్రాణాలు నిలిపిన ప్రభుత్వ వైద్యులు
- రెండు గంటల పాటు ఉత్కంఠభరిత ఆపరేషన్
- రెండు వారాల ఐసీయూ పోరాటం సోమవారం డిశ్చార్జ్
- రెండు వారాలు శ్రమించి గొంతు కోసుకున్న వ్యక్తికి పునర్జన్మ ఇచ్చిన భద్రాద్రి టీవీవీపీ వైద్యులు
- ఇటువంటి ఆపరేషన్ చేయాలంటే గట్స్ ఉండాలన్న ఎంఎల్ ఏ తెల్లం వెంకటరావు
- చెమర్చిన కళ్ళతో డా రవి బాబు, ఇతర వైద్యులకు కృతజ్ఞతలు తెలిపిన రోగి, రోగి భార్య
- భద్రాద్రి ప్రభుత్వ వైద్య బృందంపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రశంసల జల్లు

**భద్రాచలం డిసెంబర్ 22 ( డిడి9 వార్త )**

వైద్యో నారాయణో హరి" అన్న నానుడిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ వైద్యులు మరోసారి నిజం చేశారు. ఆత్మహత్యాయత్నంతో గొంతు కోసుకొని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక సామాన్యుడికి అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసి పునర్జన్మ ప్రసాదించారు. ఈ అరుదైన విజయం జిల్లా ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకాన్ని రెట్టింపు చేసింది.



**వివరాల్లోకి వెళ్తే.....**

రెండు వారాల క్రితం కొత్తగూడెం లో బస్టాండ్ దగ్గర నూడిల్స్ బండి నడిపే పశ్చిమ బెంగాల్ వ్యక్తి బిశాల్ తమంగ్ వ్యక్తిగత కారణాల దృష్ట్యా గొంతుకోసుకోని ఆత్మహత్య యత్నం చేయగా , లోతుగా గొంతు తెగడం తో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు .మార్గమధ్యలో కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న డాక్టర్ రవి బాబు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేశారు. ఆశలు వదులుకున్న తరుణం లో స్వతహాగా గొంతు స్పెషలిస్ట్ అయిన డా రవి బాబు , పాల్వంచ ఆసుపత్రి సిబ్బంది తో కలిసి రెండు గంటలు శ్రమించి పాల్వంచ ఆసుపత్రి లో ఆపరేషన్ చేసి అబ్సర్వేషన్ కోసం భద్రాచలం ఐసీయూ కి తరలించారు. రెండు వారాలు పాటు కంటికి రెప్పలా కాపాడుకుంటూ చికిత్స అందించినా భద్రాచలం ఐసీయూ సిబ్బంది నేడు డిశ్చార్జ్ చేశారు.

ఈ సందర్భంగా భద్రాచలం ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ , భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని రోగి పరిస్థితి పై మాట్లాడారు. ముందుగా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరగ వలసిన ఆపరేషన్ ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సాహసోపేతంగా గోల్డెన్ హౌర్ లో ఆపరేషన్ చేసి ప్రాణాలు నిలిపిన డాక్టర్ రవి బాబు, పాల్వంచ ఆసుపత్రి బృందాన్ని అభినందించారు. అలాగే ఎంతో ఓపికతో ఇరవై నాలుగు గంటలు రోగికి చికిత్స చేస్తూ కోలుకోవడం లో విశేష కృషి చేసిన భద్రాచలం ఐసీయూ సేవల్ని ఆయన ప్రశంసించారు.ఈ సంఘటన జిల్లాలో బలోపేతమైన ప్రభుత్వ ఆసుపత్రి సేవలకు నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు.రోగికి పునర్జన్మ ఇచ్చిన వైద్యులు దేవుళ్లతో సమానమని, రోగికి పుష్పగుచ్ఛం ఇచ్చి రాముడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం తో ప్రభుత్వ వైద్యులు అద్భుతాలు సృష్టిస్తున్నారని, అందుకు నిదర్శనమే రోగి బిషాల్ తమంగ్ కి జరిగిన ఆపరేషన్ అని తెలిపారు. వైద్యులకు మనోధైర్యం ఇస్తే ఏజెన్సీ లో అయినా గొప్ప గొప్ప ఆవిష్కరణ జరుగుతాయని తెలిపారు. ధైర్యం చేసి సాహసోపేతమైన ఆపరేషన్ చేసిన డాక్టర్ రవి బాబు మరియు ఇతర వైద్యులకు వైద్య సిబ్బందిని అభినందించారు.

ఆసుపత్రి సిబ్బంది విశేషంగా కృషి చేసి కొన ఊపిరితో ఉన్న వ్యక్తికి ప్రాణం పోయడం పట్ల జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి . ఏజెన్సీ జిల్లాలో సూపర్ స్పెషాలిటీ సేవలు అందించిన డాక్టర్ రవి బాబు, డా రామ్ ప్రసాద్, డా సోమరాజు దొర,డా ప్రసాద్, డా రామ కృష్ణ , డా మల్లేష్ , డా నిఖిత , డా కౌండిన్య, డా తేజస్వి ఇతర వైద్య సిబ్బంది ని జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్, ,భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్ రావు,పలువురు జిల్లా ప్రముఖులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

క్లిష్ట సమయం లో ముందుకొచ్చి ఆపరేషన్ చేసి తన ప్రాణాలు కాపాడి తనకి పునర్జన్మ ఇచ్చిన డాక్టర్ రవి బాబు, ఇతర ప్రభుత్వ వైద్యులు,వైద్య సిబ్బంది కి రోగి తమంగ్ శాలువా కప్పి సత్కరించారు. తమంగ్ భార్య చెమర్చిన కళ్ళతో వైద్యులకి కృతజ్ఞతలు తెలిపారు.

# సజ్జ రవి హత్య కేసులో కీలక నిందితుల అరెస్ట్

- ప్రధాన నిందితులతో సహా 9 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు
- హర్షం వ్యక్తం చేసిన పట్టణ ప్రజలు

**భద్రాచలం డిసెంబర్ 22 డిడి9 వార్త**

ఈ నెల 17న తిరుమల వైన్స్ షాప్ దగ్గరలో జరిగిన సజ్జ రవి హత్య కేసులోని పోలీసులు ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించి ప్రధాన నిందితులైన పంగి శివ, బోయిన దుర్గా ప్రసాద్, జలకం నాగరాజుతో పాటు మరో ఆరుగురిని ఆదివారం పట్టణ సీఐ నాగ రాజు, అరెస్టు చేసి కోర్టో హాజరు పరిచారు. మిగిలిన ముద్దాయిల కోసం పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టారు. పట్టు బడిన వారి వివరాలు... పంగి శివ, ఆటో డ్రైవర్, రాజుపేట కాలని, బోయిన దుర్గా ప్రసాద్ రాడ్ బెండింగ్ వర్కర్, రాజుపేటకాలని, జలకం నాగరాజు, కార్ డ్రైవర్, ఏఎస్ఆర్ కాలనీ, బొడ్డు అఖిల్ అలియాస్ అఖిల్ రాజ్ కూలి ఏఎస్ఆర్ కాలనీ, లంకపల్లి వెంకటేష్, తాపికూలీ ఏ ఎస్ ఆర్ కాలనీ, ముత్యాల జయరాం విద్యార్థి టెంపుల్ రోడ్ భద్రాచలం, రిక్క వీర శివశంకర్ రెడ్డి (అలియాస్ రిక్కశివ), గుండు శివ

**పోలీసుల అదుపులో ఉన్న నిందితులు**

తాపి కూలీ రాజుపేట కాలని భద్రాచలం, కాపుల శివ అలియాస్ శివ ప్రసాద్ రాడ్ బెండింగ్ వర్కర్ యంపి కాలని, కాపుల కృష్ణ రాడ్ బెండింగ్ వర్కర్ ఎంపీ కాలని భద్రాచలం ప్రధాన నిందితులతో సహా తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేసి ఆదివారం రిమాండ్కు తరలించారు. పోలీసులు ఛాలెంజ్ తీసుకుని నిందితులను పట్టుకుని రిమాండ్కు పంపండంతో పట్టణ ప్రజలు పోలీసులను అభినందించారు. ఇక ముందు పట్టణంలో ఇలాంటి ఘట నలు జరగకుండా రౌడీ మూకలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





# ఇరవెండి నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- **సర్పంచ్ గా గుమ్మడి బాబురావు ప్రమాణస్వీకారం**
- **ముఖ్య అతిథిగా హాజరైన తల్లూరి పంచాక్షరయ్య, కామిరెడ్డి శ్రీలత**

**బూర్గంపహాడ్, డిసెంబర్ 22 (డిడి9 వార్త)**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఇరవెండి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ నాయకులు తల్లూరి పంచాక్షరయ్య, బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత హాజరయ్యారు.

**ఘనంగా సత్కారం**

నూతన సర్పంచ్‌గా గుమ్మడి బాబురావు, ఉప సర్పంచ్‌గా మహంకాళి రామరావు మరియు వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత నూతన పాలకవర్గ సభ్యులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధిలో నూతన పాలకవర్గం చురుకైన పాత్ర పోషించాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

పాల్గొన్న ముఖ్య నేతలు

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు నూతన సభ్యుల బంధుమిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



# తాళ్లగొమ్మూరు గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- **కార్యక్రమానికి హాజరైన మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**

**బూర్గంపహాడ్/తాళ్లగొమ్మూరు, డిసెంబర్ 22 ( డిడి9 వార్త )**

బూర్గంపహాడ్ మండలం తాళ్ల గొమ్మూరు గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఘనంగా ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన గుమ్మడి కృష్ణవేణితో పాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన పాలకవర్గ సభ్యులను ఆమె శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని పేర్కొంటూ, ప్రజల ఆశలు నెరవేర్చేలా పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, బంధుమిత్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాల్య వివాహ రహితంగా మండలాన్ని మార్చుకుందాం

- **ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్**

**బోనకల్,డిసెంబర్ 22,(డిడి9 వార్త):**

బోనకల్ మండలాన్ని బాల్యవివాహరైతంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల,కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నందు బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ నలిని శ్రీ అధ్యక్షత వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య




వివాహాలను 2030 కల్లా జిల్లాలో పూర్తిగా నిర్మూలించడానికి గత రెండున్నర సంవత్సరాలుగా సంబంధిత ప్రభుత్వ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ ముక్త్ భారత్ లో భాగంగా వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని ఇటీవల కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు అన్నపూర్ణాదేవి విజ్ఞాన్ భవన్ ఢిల్లీ నందు ప్రారంభించారని తెలిపారు . ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు జరుగుతుందని దానిలో భాగంగానే బోనకల్ మండల కేంద్రంలో బాల్య వివాహాలు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేయించడం జరుగుతుందని తెలిపారు బాల్య వివాహాలు అనేవి బాలికల యొక్క విద్య ఆరోగ్యం మరియు జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కావున వివాహం చేసే ముందు తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు బాల్య వివాహం చేయడం వల్ల నూరు శాతం నష్టాలు తప్ప ఎటువంటి లాభం లేదని పేర్కొన్నారు వందరోజుల ప్రచార ఉద్యమంలో ప్రజలు ప్రభుత్వ అధికారు లు యువత ఇలా ప్రతి ఒక్కరు సహకరించాలని తద్వారాన్ని బాల్య వివాహాలు లేని ఖమ్మం జిల్లాను 2030 లోపే చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం బాలబాలికల తోటి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో హెడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్, పారా లీగల్ వాలంటీర్ మాధవి లత,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతి రావు, అధ్యాపకులు జనార్ధన్ బాబు, రాజేంద్రకుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ ,రమేష్ ,ప్రియ కుమార్ రెడ్డి ,కృష్ణ ,యశోద అధ్యాపక సిబ్బంది మదార్ ,జస్వంత్ ,బుజ్జమ్మ ,అరుణ మరియు కేజీబీవీ స్పెషల్ అధికారిని సక్కుబాయి ఉపాధ్యాయునులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వరాహావతారంలో భద్రాద్రి రామయ్య

**భద్రాచలం, డిసెంబర్ 22 డిడి9 వార్త**

వరాహావతారంలో భద్రాద్రి రామయ్య స్వామి భక్తు లకు దర్శనమిచ్చాడు. సోమవారం స్వామివారిని వరాహావతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి వరాహావతారం అలంకరింపజేసి ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలోని బేడా మండపం వద్దకు తీసుకొచ్చి పూజలు జరిపారు. ఆ తర్వాత వేద పండితులు దివ్య ప్రబంధాలు చదివారు. ప్రత్యేక పూజలు అనంతరం పల్లకీపై ఊరేగింపుగా మంగళవాయిద్యాలు, బాజా భజంత్రీలు, భక్తుల కోలాహలం నడుమ మిథిలా స్టేడియ ప్రాంగణంలోని ఏర్పాటు చేసిన వేదికపై కొలువుదీర్చారు. ఆలయ అర్చకులు స్వామి వారికి హారతిని ఇవ్వగా, భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం కోలాబాల నడుమ భక్తుల రామనామస్మరణలతో తిరువీధి సేవ సాగింది. తాతగుడి సెంటర్ లోని గోవిందరాజస్వామి ఆలయం వరకు స్వామివారిని తీసుకెళ్లి, అక్కడ నుంచి ఊరేగింపుగా తిరిగి ఆల యానికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు, వైదిక, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు నరసింహావతారంలో దర్శనం**



తన ప్రియభక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురిచేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుడిని సం హరించేందుకు నారాయణుడు నరసింహావ తారాన్ని ధరించాడు. ఈ అవతార నిడివి స్వల్పకాల్పమైనా భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది. భూత గ్రహ, కుజ గ్రహ బాధలు ఉన్నవారు ఈ అవతారాన్ని పూజించటం వల్ల విముక్తి పొందుతారని శాస్త్రం చెబుతోంది.

# భద్రాచలంలో గ్రామపాలనకు నూతన అధ్యాయం

- **మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పూనెం కృష్ణ దొర ప్రమాణ స్వీకారం**
- **ఐటిడిఏ పీఓ సమక్షంలో ఘనంగా నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం**
- **ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టిఎస్ఎఫ్‌డిసి చైర్మన్ పొదెం వీరయ్య**

**భద్రాచలం, డిసెంబర్ 22 డిడి9 వార్త**

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సమక్షంలో పూనెం కృష్ణ దొర నూతన సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేయగా, రత్నం కవిత ఉప సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీకి చెందిన 20 వార్డుల నూతన సభ్యులు ఒక్కొక్కరుగా ప్రమాణ స్వీకారం చేశారు. మొదటి వార్డు సభ్యుడిగా వెంకట చెంచు సుబ్బారావు, రెండో వార్డు మెంబర్‌గా బంబోతుల రాజీవ్, మూడో వార్డు మెంబర్‌గా బొంత రమణ, నాలుగో వార్డు మెంబర్‌గా బండారు శరత్ బాబు, ఐదో వార్డు మెంబర్‌గా నర్రా వాణి, ఆరో వార్డు మెంబర్‌గా అబ్బినేని వినీల రాణి, 7వ వార్డు మెంబర్‌గా కావూరి గోపి, 8వ వార్డు మెంబర్‌గా పెద్దినేని లక్ష్మి, 9వ వార్డు మెంబర్‌గా కారం సుజాత, 10వ వార్డు మెంబర్‌గా నిట్ట రాజు, 11వ వార్డు మెంబర్‌గా భుక్య సుశీల, 12వ వార్డు మెంబర్‌గా కారం దుర్గారావు, 13వ వార్డు మెంబర్‌గా తాటి ఉదయ్ కుమార్, 14వ వార్డు మెంబర్‌గా ఇలమల అశోక్ కుమార్, 15వ వార్డు మెంబర్‌గా సున్నం ఈశ్వరమ్మ, 17వ వార్డు మెంబర్‌గా సున్నం భూలక్ష్మి, 18వ వార్డు మెంబర్‌గా జగ్గా కుమారి, 19వ వార్డు మెంబర్‌గా



తుర్రం మహేష్, 20వ వార్డు మెంబర్‌గా ఇర్పా అనసూర్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పనలో నూతన పాలకవర్గం ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గాన్ని అభినందించారు.

# ప్రజాసేవకు నాంది.. అభివృద్ధికి పునాది

- **సారపాక సర్పంచ్‌గా గుగులోత్ శివరాం కిషోర్ నాయక్ ప్రమాణ స్వీకారం**
- **ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్**
- **అట్టహాసంగా జరిగిన నూతన ప్రజాప్రతినిధుల పదవీ స్వీకార మహోత్సవం**
- **పక్షపాతం లేని పాలనే నా లక్ష్యం: సర్పంచ్ కిషోర్ నాయక్**



**బూర్గంపాడు సారపాక డిసెంబర్ 22 ( డిడి9 వార్త )**

సారపాక గ్రామ పంచాయతీ చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైంది. ప్రజాసేవే పరమావధిగా, గ్రామ అభివృద్ధికి బలమైన పునాది వేస్తూ నూతన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం సారపాక గ్రామ సర్పంచ్‌గా గుగులోత్ శివరాం కిషోర్ నాయక్ వందలాది మంది ప్రజలు, అభిమానుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.

**అధికారుల సమక్షంలో వేడుక:**

భద్రాచలం ఐటీడీఏ పీవో మరియు సారపాక పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి. రాహుల్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. బూర్గంపాడు ఎంపీడీవో జమలారెడ్డి, పంచాయతీ ఈవో మహేష్ ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు 18 మంది వార్డు సభ్యులతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.

**అభివృద్ధే నా అజెండా - సర్పంచ్**

బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఇంకా మాట్లాడుతూ: పారదర్శక పాలన రాజకీయాలకు అతీతంగా, ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తాను.

మౌలిక వసతులు గ్రామంలో త్రాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, రహదారులు మరియు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తాను.

ప్రజల చెంతకే పాలన: అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని, సారపాకను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు టి.ఎన్.టి.యు.సి, సి.పి.ఐ, సి.పి.ఎం, ఐ.ఎన్.టి.యు.సి మరియు మిత్రపక్షాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన పాలకవర్గానికి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.

# సతుల ప్రమాణ స్వీకారం...పతుల పెత్తనం!

- **గ్రామ పాలనలో కొనసాగుతున్న పతి రాజ్యం – మహిళా సాధికారతకు సవాల్**

**మంథని డిసెంబర్ 22 (DD9 వార్త):**

గ్రామ స్వరాజ్యం, మహిళా సాధికారత లక్ష్యంగా తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ విధానం కేవలం కాగితాలకే పరిమితమవుతోందన్న విమర్శలు మంథని నియోజకవర్గంలో వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో గెలిచింది మహిళా సర్పంచులైనా, పాలన మాత్రం భర్తల చేతుల్లోనే కొనసాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ప్రమాణ స్వీకార సభల్లో సర్పంచ్ కుర్చీలో మహిళలు కూర్చుంటే, నిర్ణయాలు మాత్రం పక్కనే నిలబడి ఉన్న భర్తలే తీసుకుంటున్నారని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు. సమావేశాల్లో, కార్యాలయాల్లో, అధికారులతో చర్చల్లో సర్పంచ్ స్థానంలో భర్తలే ముందుండడం మహిళా రిజర్వేషన్ ఉద్దేశ్యానికే విరుద్ధంగా మారిందని అంటున్నారు.

**సభల్లోనూ అదే పరిస్థితి**

గ్రామపంచాయతీ సమావేశాల్లో

☐ ఫైళ్లపై చర్చలు,
☐ అభివృద్ధి పనుల నిర్ణయాలు,
☐ అధికారులకు సూచనలు

అన్నీ భర్తలే ఇస్తుండగా, మహిళా సర్పంచులు మౌనంగా ఉండాల్సి వస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్నిచోట్ల మహిళా సర్పంచులు సమావేశాలకు మాత్రమే హాజరై, సంతకాలు పరిమితమవుతున్నారనే ఆరోపణలూ వినిపిస్తున్నాయి.

**చట్టం ఉన్నా అమలు కరువే?**

రాజ్యాంగం మహిళలకు గ్రామ పాలనలో భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశంతో రిజర్వేషన్ ప్రవేశపెట్టింది. కానీ వాస్తవ పరిస్థితి చూస్తే 'సతుల సర్పంచ్ - పతుల పాలన' అనే మాట నిజమవుతోందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

మహిళలకు అధికారం ఇచ్చినా, సామాజిక ఒత్తిళ్లు, కుటుంబ పరిమితులు, అవగాహన లోపంతో వారు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని సామాజిక కార్యకర్తలు అంటున్నారు.

**మహిళల స్వరం ఎక్కడ?**

గ్రామాభివృద్ధి, నీటి సమస్యలు, రహదారులు, సంక్షేమ పథకాల అమలులో మహిళల దృష్టికోణం కీలకమని నిపుణులు చెబుతున్నారు. కానీ భర్తలే పాలన నడిపితే మహిళా ప్రతినిధుల స్వరం పూర్తిగా కనుమరుగవుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది.

**పర్యవేక్షణ అవసరం**

ఈ పరిస్థితిపై

☐ పంచాయతీ రాజ్ శాఖ
☐ జిల్లా అధికారులు
☐ మహిళా కమిషన్

కఠినంగా స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. మహిళా సర్పంచులు స్వయంగా పాలన చేపట్టేలా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ముగింపు**

మహిళా రిజర్వేషన్ కేవలం సంఖ్యాపరమైన విజయం కాకుండా నిజమైన అధికారంగా మారాలంటే, గ్రామ పాలనలో పతి పెత్తనానికి తక్షణమే చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని ఈ ఘటనలు స్పష్టం చేస్తున్నాయి.

# బూర్గంపాడు నూతన సర్పంచ్‌గా మంద నాగరాజు ప్రమాణస్వీకారం

- **ఘనంగా మేజర్ పంచాయతీ నూతన పాలకవర్గ కొలువు**
- **భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు**
- **పండుగలా సాగిన కార్యక్రమం**

**బూర్గంపాడు, డిసెంబర్ 22 డిడి9 వార్త**

బూర్గంపాడు మేజర్ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం అట్టహాసంగా కొలువుదీరింది. స్థానిక పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మంద నాగరాజు సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు కూడా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

**ముఖ్య అతిథుల సమక్షంలో..**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహిమద్ ఖాన్, బూర్గంపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి హాజరై నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బూర్గంపాడు అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

**భారీగా తరలివచ్చిన శ్రేణులు**

నాయకులు భజన సతీష్, భజన ప్రసాద్, బర్ల నాగమణి, తిరుపతి చంటి తదితరులు ఈ వేడుకలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావడంతో బూర్గంపాడు పరిసరాల్లో సందడి నెలకొంది. జై కాంగ్రెస్ నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం హోరెత్తింది.

**అభివృద్ధికి బాటలు వేస్తాం:**

ప్రమాణస్వీకారం అనంతరం సర్పంచ్ మంద నాగరాజు మాట్లాడుతూ.. తన గెలుపుకు సహకరించిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు తెలిపారు. బూర్గంపాడు మేజర్ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, మౌలిక వసతుల కల్పనలో రాజీ పడబోనని స్పష్టం చేశారు.



# రెడ్డిపాలెం గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- **నూతన సర్పంచ్‌గా బానోత్ సరోజ ప్రమాణస్వీకారం.**
- **నూతన ప్రజాప్రతినిధులను సత్కరించిన మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**

**బూర్గంపహాడ్/రెడ్డిపాలెం, డిసెంబర్ 22 డిడి9 వార్త**

బూర్గంపహాడ్ మండలం రెడ్డిపాలెం గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేసింది. నూతన సర్పంచ్‌గా బానోత్ సరోజ, ఉప సర్పంచ్‌గా అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అలాగే 14 మంది వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, బంధుమిత్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీలత లక్ష్మణ్ బాబు ప్రమాణ స్వీకారం

**ఏటూరునాగారం,డిసెంబర్ 23,(డిడి9 వార్త)**

ఏటూరునాగారం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా శ్రీలత లక్ష్మణ్ బాబు ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మల్లంపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ పాల్గొని సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబును శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ,

తాను సర్పంచ్‌గా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పని చేస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధే ఏకైక లక్ష్యంగా, పార్టీ భేదాలు లేకుండా ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచిన గ్రామ ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటానని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారం కావాలని కోరారు

ఈ సందర్భంగా పాలేపు శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో శ్రీలత లక్ష్మణ్ బాబు నాయకత్వం కీలకంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిట్టీ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శివ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, ముద్దునూర్ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు అనిల్ నాయక్ తదితరులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.